# ప్రజాశక్తి

శుక్రవారం 7 జూన్ 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

# తప్పుకుంటారా? తప్పిస్తారా?

- **నామినేటేడ పోస్టుల్లో కొనసాగుతున్న వైసిపి నేతలు**
- **డిసిసిబి, డిసిఎంఎస్‌పై టిడిపి కన్ను**

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

వైసిపి హయాంలో నామినేటెడ్ పోస్టులు దక్కించుకున్నవారంతా పదవుల్లో కొనసాగే అంశంపై సందిగ్ధత నెలకొంది. వీరు స్వచ్ఛందంగా రాజీనామా చేసి ఆ పదవుల నుండి వైదొలగేందుకు సిద్ధమవుతున్నారు. స్వచ్ఛందంగా తప్పుకుకోండా పదవుల్లో కొనసాగితే వారిని ఈనెల 15 తరువాత ప్రభుత్వం నేరుగా తప్పిస్తుందని అధికార వర్గాల్లో చర్చ జరుగుతోంది. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.శేషగిరిరావు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు, డిసిఎంఎస్ చైర్మన్ యార్లగడ్డ భాగ్యలక్ష్మీ, గుంటూరు మార్కెట్ యార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, వికలాంగుల సంస్థ చైర్మన్ ముంతాజ్ బేగం, జిల్లాలోని వివిధ మార్కెట్ యార్డులు, కార్పొరేషన్‌ల డైరెక్టర్లు, దేవాదాయ శాఖలో ఆలయ కమిటీ చైర్మన్లు, సభ్యులు పదవుల నుంచి తప్పుకోవాలని ఆయా శాఖల ఉన్నతాధికారులు సూచించినట్టు తెలిసింది. ఆరు వేల కోట్ల టర్నోవర్ కలిగిన గుంటూరు మార్కెట్ యార్డు చైర్మన్ పదవికి టిడిపిలో అనేక మంది ఆశావాహులున్నారు. ప్రస్తుత చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ మాజీమంత్రి అంబటి అనుచరుడుగా ఉన్నారు. అంబటి అశీస్సులతోనే ఆయన చైర్మన్ పదవి పొందారు. అంబటిపై గుర్రుగా ఉన్న టిడిపి నాయకులు తక్షణం రాజనారాయనను పదవి నుంచి

2లో

# వైసిపిలో అంతర్మథనం

**ఓటమిని జీర్ణించుకోలేకపోతున్న మాజీలు**

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల్లో ఘోరపరాజయం పాలుకావడంపై వైసిపి నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. తాము అమలు చేసిన సంక్షేమ పథకాలే తమను గెలిపిస్తాయని అతిగా ఊహించుకున్న వైసిపి అభ్యర్థులందరికి దిమ్మెరపోయే రీతిలో ప్రజలు షాక్ ఇచ్చారు. కేవలం కొన్ని సంక్షేమ పథకాల ద్వారా ఏడాదికి రూ.20 వేల నుంచి రూ.50 వేలవరకు సాయం అందిస్తే ఇక తాము ఏమి చేయక్కర్లేదన్న భావనతో ఉండిపోయిన వైసిపి అగ్రనాయకులకు క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిస్థితులను ఏమాత్రం పట్టించుకోలేదు. సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్పు వ్యవహారం ఆ పార్టీకి తీరని నష్టం చేసింది. వైసిపిలో సీనియర్ నేతలు పార్టీని వీడుతున్నా పట్టించుకోకుండా పోయేవారుపోతారు.. ఉండేవారు ఉంటారు అనే కోణంలోనే ఆలోచించారే తప్ప జరగబోయే నష్టాన్ని అంచనా వేయలేకపోయారు. కేవలం సంక్షేమపథకాలు అమలు చేస్తే తమకు ప్రజలు బానిసలుగా ఓట్లు వేస్తారని భావించారే ప్రభుత్వం పరంగా తీసుకునే నిర్ణయాలు ప్రజలకు ఎంత నష్టం చేకూరుస్తున్నాయో గత పాలకులకు అంచనా వేయలేకపోయారు.

ప్రధానంగా ఇసుక విధానం అస్తవ్యస్తంగా చేయడం వల్ల సామాన్య ప్రజలకు ఇసుక దొరక్క తీవ్ర ఇబ్బంది పడ్డారు. అంతేగాక నిర్మాణ రంగం దెబ్బతింది. భవన నిర్మాణ కార్మికులకు పనులు లేక ఆర్థికంగా ఇబ్బంది పడ్డారు. దీంతో ఆయా తరగతులకు ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాల కన్నా తమకు పనులు లేక ఎక్కువగా నష్టం జరుగుతుందేనే భావన పేద వర్గాల్లో బలంగా వెళ్లింది. అలాగే రాజధాని మార్పు వల్ల కూడా వైసిపికి తీవ్ర నష్టం జరిగింది. ఈఅంశంపై వైసిపి ఎమ్మెల్యేలకు అసంతృప్తి ఉన్నా ముఖ్యమంత్రి నిర్ణయాలను వ్యతిరేకించలేకపోయామని వైసిపి నాయకులు వాపోతున్నారు. రాజధాని మార్పు తమకు బాగా నష్టం చేసిందని వైసిపి అభ్యర్థులు అంగీకరించారు. సంక్షేమ

2లో

# రూ.17 కోట్ల బెట్టింగ్ డబ్బుతో పరారీ

- **బెట్టింగ్ డబ్బుతో బెట్టింగులు పెట్టిన వైసిపి అనుయాయులు**
- **టిడిపి గెలిచాక ఫోన్లు స్విచ్ ఆఫ్ - ఫిర్యాదు చేయలేని బాధితులు**

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సార్వత్రిక ఎన్నికల ఫలితాలకు సంబంధించి బెట్టింగ్ వ్యవహారాలకు మధ్యవర్తులుగా ఉండడంతో పాటు మధ్యవర్తిత్వం వహించిన వ్యక్తులే ఆ డబ్బుతో వైసిపి విజయం సాధిస్తుందని బెట్టింగ్ పెట్టడం ఫలితాల్లో వైసిపి ఓడిపోవడంతో తమ వద్ద డబ్బుతో మధ్యవర్తిత్వం వహించిన వ్యక్తులు పరారైన ఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. మండల కేంద్రమైన రొంపిచర్లకు చెందిన వెంకయ్య టీ దుకాణం నిర్వహిస్తుంటాడు. ఈ క్రమంలో టీ దుకాణం వద్దకు వచ్చే ఇరు పార్టీల నాయకులు వెంకయ్యను మధ్యవర్తిగా ఉంచి టిడిపి, వైసిపికి చెందిన వ్యక్తులు రూ.1.50 కోట్లను ఉంచారు. అదేవిధంగా నరసరావుపేట నివాసం ఉంటున్న పరగటిచర్లకు చెందిన గాలం ఆదినారాయణ జెసిబి, టిప్పర్‌తో పాటు నరసరావుపేటలో స్థిరాస్థి వ్యాపారం చేస్తున్న క్రమంలో కొందరు ఆదినారాయణను మధ్యవర్తిగా ఉంచి రూ.14 కోట్ల వరకు ఉంచారని సమాచారం. నరసరావుపేట మండలం దొండపాడుకు చెందిన మరో వ్యక్తి రూ.1.50 కోట్లతో పరారయ్యారు. వైసిపికి చెందిన ముగ్గురు వ్యక్తులు కూడా తమ వద్ద ఉంచిన బెట్టింగ్ డబ్బుతో వైసిపి విజయం సాధిస్తుందని ఇతరులతో బెట్టింగ్ పెట్టడం, వైసిపి ఓడిపోవడంతో టిడిపి వైపు వ్యక్తులకు డబ్బులు ఇవ్వాల్సి రావడంతో వారు ముగ్గురూ ఫోన్‌లు స్విచ్ ఆఫ్ చేసి పరారయ్యారు. అయితే బెట్టింగ్ చట్టరీత్యా నేరం కావడంతో బాధితులెవరూ ప్రస్తుతం బయటపడలేని స్థితిలో ఉన్నారు.

# జీతాల కోసం ఎదురు చూపులు

**7వ తేదీ వచ్చినా అందని ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు**

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, పెన్షనర్లకు ఏడో తేదీ వచ్చినా జీతాలు, పెన్షన్లు అందలేదు. గతనెలలో 1వ తేదీ ఉదయాన్నే ఖాతాల్లో జమయ్యాయి. పోలింగ్ ముగిసిన తర్వాత ఈనెల ఇంత వరకూ జీతాలు జమ కాలేదు. జూన్‌లో విద్యా సంవత్సరం ప్రారంభం అవుతుంది. పిల్లల చదువులకయ్యే ఫీజులు, పుస్తకాలు తదితర అవసరాల కోసం నగదు లేక ఇబ్బంది ఉద్యోగులు పడుతున్నారు. ఉద్యోగులతోపాటు రిటైర్డ్ ఉద్యోగులకూ పూర్తి స్థాయిలో పెన్షన్లు అందలేదు. పాత ప్రభుత్వం లేకపోవటం, నూతన ప్రభుత్వం బాధ్యతలు చేపట్టకపోవటంతో ఎప్పుడు వస్తాయోనని ఆందోళన చెందుతున్నారు. అనుమతి పొందిన బడ్జెట్ నుండే వేతనాలు, పెన్షన్లు ఇస్తున్నందున రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు స్పందించి వేతనాలు వెంటనే జమ చేయాలని సంఘాల నాయకులు కోరుతున్నారు.

ఉమ్మడి గుంటూరు జిల్లాలో సుమారు 60 వేల మంది ఉద్యోగులు, 18 వేల మంది పెన్షనర్లు ఉంటారు. వారిలో వెటర్నరీ, ఇరిగేషన్‌లోని వర్క్‌చార్జ్‌డ్ ఎంప్లాయిస్, మున్సిపల్ ఉద్యోగులు, మెడికల్ అండ్ హెల్త్‌లోని కాంట్రాక్ట్ ఉద్యోగులు ఇతర అనేక శాఖల ఉద్యోగులకు జీతాలు ఇంత వరకూ జమ కాలేదు. ముఖ్యంగా 14 వేల మందికిపైగా ఉన్న ఉపాధ్యాయులకు ఒక్కరికీ జీతాలు అందలేదు. గతంలో సిఎఫ్ఎంఎస్ ఐడి ద్వారా వేతనాలు ఎప్పుడు వస్తాయో ట్రాకింగ్ చేసే అవకాశం ఉందని, ఇప్పుడు పోర్టల్‌లో తమ వివరాలు కూడా కనిపించట్లేదని ఉద్యోగులు అంటున్నారు. పెన్షన్లు కూడా పూర్తి స్థాయిలో అందలేదు. రెండో తేదీన కొద్ది మందికి, తర్వాత ఇంకొందరికి వేశారు. ఇప్పటి దాకా 70 శాతం మందికే పెన్షన్లు జమయ్యాయి. ఉన్నతాధికారులు స్పందించి వేతనాలు, పెన్షన్లు వెంటనే జమ చేయాలని కోరుతున్నారు.

# రౌడీషీటర్ దారుణ హత్య

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరులోని ఉద్యోగ నగర్‌లో రౌడీషీటర్ హత్యకు గురైన ఘటన గురువారం ఉదయం వెలుగు చూసింది. పోలీసుల కథనం ప్రకారం.. హతుడు షేక్ బాజీ (31) క్రోసూరులో ఉంటూ గుంటూరు వచ్చి వెళ్తుంటాడు. ఇటీవల ఒక హత్య కేసు, మరో హత్యాయత్నం కేసుల్లో నిందితుడుగా ఉన్న బాజీని బుధవారం రాత్రి పొద్దుపోయిన తరువాత షేక్ జాకీర్ సహా ఐదుగురు కలిసి కర్రలు, రాళ్లతో కొట్టి దారుణంగా చంపారు. ఈ కేసులో మొత్తం ఐదుగురు నిందితులు పరారీలో ఉన్నారు. రౌడీయిజం చేస్తూ జీవిస్తున్న అతని పరిచయస్తులే పాత కక్షల నేపథ్యంలో హత్య చేశారని పోలీసులు తెలిపారు. పట్టాభిపురం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల ఓట్ల లెక్కింపు సందర్భంగా హతుడు షేక్ బాజీ స్వర్ణభారతి నగర్‌లోని రహదారిపై కొంత మందిపై బాడీ దాడి చేయగా సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు. అయితే బాజీని పట్టుకునే ప్రయత్నం పోలీసులు చేయగా బాజీ పరారయ్యాడు.

# విద్వేష రాజకీయాలకు చెంపపెట్టు : ఎమ్మెల్సీ కెఎస్

8 లో

# ఫలితాలానంతర దాడులపై కేసులు

**ఇప్పటికే 60 మంది అరెస్టు - నిబంధనలు మీరితే కఠిన చర్యలు : పల్నాడు ఎస్పీ**

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఓట్ల లెక్కింపు సందర్భంగా ఫలితాలు విడుదలైన తర్వాత జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉన్నప్పటికీ కొంతమంది గుంపులుగా చేరి గ్రామాల్లో విచ్చలవిడిగా తిరుగుతూ ప్రభుత్వాస్తులను ధ్వంసం చేసిన, ప్రత్యర్థుల ఇళ్లపై దాడులు చేసిన ఘటనలపై కేసులు నమోదు చేశామని పల్నాడు జిల్లా ఎస్పీ మలిక గర్గ్ తెలిపారు. ఈ కేసు దర్యాప్తును తాను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ సంబంధిత పోలీసు అధికారులకు సూచనలిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన జారీ చేశారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇప్పటివరకు 38 కేసులు నమోదు చేసి, 274 మందిని నిందితులుగా గుర్తించామని, వీరిలో 85 మందిని అరెస్టు చేశామని ఎస్పీ తెలిపారు. పరారీలో ఉన్నావారిని గాలించి

2లో

## శివాలయంలో అన్నదానం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో శ్రీ కాశి అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అమావాస్యని పురస్కరించుకుని గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు మాట్లాడుతూ శివాలయంలో ప్రతి నెలలో అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు కర్నాటి శివ సత్యనారాయణ, నంగళం ప్రసాద్, జూట్రు ఏడుకొండలు, కటారి విష్ణుమూర్తి, గూండా రామాంజనేయులు, దుంపల సోములు, దామర్ల వీరాస్వామి, నాగరాజు, ఖగ్గా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కాట్రగడ్డ మధు ఆధ్వర్యంలో సంబరాలు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

మంగళగిరి శాసనసభ్యుడిగా నారా లోకేష్ భారీ విజయం సాధించడం, టీడీపీ, జనసేన,బీజేపీ కూటమి భారీ మెజార్టీ గెలుపొందటంతో గురువారం సాయంత్రం ఎంటిఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం రాధా రంగానగర్ లో టీడీపీ నాయకులు కాట్రగడ్డ మధు సుధన్ రావు ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నాయకులు ఘనంగా నిర్వహించారు.టపాసలు కాల్చి, మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు ఈపూరి బాబు, కామినేని సాంబశివరావు, దాసరి శివ నాగేంద్రం, ఎర్రం శెట్టి గణేష్, కామినేని మౌనిక, వడ్డేశ్వరం అబ్రహం, చావలి సురేష్, వెంపల సాయికిరణ్, జోరుగ దాసు, కామినేని త్రినాథ్,రాకేష్, షేక్ ఇమాంస, కొడవటి సురేష్, షేక్ జానీ, కాట్రగడ్డ లక్ష్మి, పుసులూరి సుగుణ, ఎర్రం శెట్టి వెంకన్న, వడ్డేశ్వరం పండు,మునిపల్లి జోసఫ్, గురువింద పల్లి లక్ష్మణరావు, వడ్డేశ్వరం తంబి,బాబు, నూతక్కి అఖిల్, వడ్డేశ్వరం సుబ్బారావు, టిఎన్టియుసి ఆటో యూనియన్ నాయకులు వడ్డేశ్వరి ముఖంటి, బాబు, చిలువరి సంతోష్, టీడీపీ జనసేన బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

నాదెండ్ల మనోహర్ తో ఎపి వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యులు

## నాదెండ్ల మనోహర్‌కు ఎపిడబ్ల్యుజెఎఫ్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి - తెనాలి రూరల్

జనసేన పార్టీ తెనాలి నియోజకవర్గ శాసన సభ్యులు నాదెండ్ల మనోహర్ ను అంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ సభ్యులు కలసి అభినందించారు. పార్టీ కార్యాలయంలో బుధవారం ఫెడరేషన్ నాయకులతో కొంతసేపు మాటాడారు. తెనాలి ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తానన్నారు. జర్నలిస్టుల సూచనలు, సలహాలు అవసరవని మనోహర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కనపర్తి రత్నాకర్, తెనాలి డివిజన్ ఫెడరేషన్ అధ్యక్షులు పుట్ట పున్నయ్య, కార్యదర్శి ఎస్ఎస్ జహీర్, డి. కోటేశ్వరరావు, ఎం శ్రీకాంత్, డి నాగరాజు, నారాయణ పాల్గొన్నారు

## జగన్ ఇంటి ముందు గాంధీగిరి

ప్రజాశక్తి-తాడేపల్లి

జగన్ ఇంటి సమీపంలో అమరావతి రైతులు (మహిళలు) గాంధీగిరి చేపట్టారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అత్యంత భారీ మెజార్టీతో కూటమిని గెలిపించినందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జగన్‌ను కలవడానికి ప్రయత్నించిన మహిళలను సెక్యూరిటీ అధికారులు అడ్డుకున్నారు. కొద్దిసేపు పోలీసులకు, మహిళలకు వాగ్వివాదం జరిగింది. అనంతరం జగన్‌ను కలవడానికి అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడంతో వెనుదిరిగి వెళ్లిపోయారు.

## చంద్రబాబు కలసిన గల్లా మాధవి దంపతులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యేగా భారీ మెజారిటితో గెలిచిన గల్లా మాధవి, ఆమె భర్త రామచంద్రరావు గురువారం టిడిపి అధినేత చంద్రబాబునాయుడును ఉండవల్లిలో కలిశారు. సీటు ప్రకటించిన ఆనతికాలంలోనే ప్రజల్లోకి వెళ్లి, ఇంతటి భారీ ప్రజామద్దతును కూడగట్టుకున్న మాధవి పనితీరును చంద్రబాబు ప్రశంసించారు. ప్రభుత్వం నుండి తన సహాయ సహకారాలు ఉంటాయని, అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు చేరువచేసే విధముగా ముందుకు సాగాలని చంద్రబాబు అన్నారు. గల్లా మాధవి గెలుపులో కీలక పాత్ర పోషించిన కూటమి నాయకులు కీలక పాత్రపోషించారని అభినందించారు.

## చంద్రబాబుకు అభినందనలు తెలిపిన డాక్టర్ చదలవాడ అరవిందబాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు గురువారం మంగళగిరి లోని టిడిపి కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నరసరావుపేట నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ మెజార్టీతో విజయం సాధించడం పట్ల డాక్టర్ చదలవాడను చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అభినందించారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట నియోజకవర్గ అభివద్ధికి తన వంతు సహకారం అందిస్తానని అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేయడంతో పాటు టిడిపి నాయకులకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉండాలని చంద్రబాబు నాయుడు సూచించినట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ పేర్కొన్నారు. ఆయన వెంట టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్పొరేషన్‌లో అవినీతి ఫైళ్లు కదులుతున్నాయి

### తూర్పు ఎమ్మెల్యే నశీర్ అహ్మద్ ఆరోపణ

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

గుంటూరు నగరపాలక సంస్థలో అర్థరాత్రి అవినీతి ఫైళ్ళు కదులుతున్నాయని, ఎక్కడ తేడా జరిగినా అధికారులతో పాటూ గత పాలకులు ఇబ్బందులు పడాల్సి ఉంటుందని తూర్పు నియోజకవర్గం నూతన ఎమ్మెల్యే మొహ్మద్ నసీర్ అహ్మద్ హెచ్చరించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ తరపున అత్యధిక మెజార్టీతో విజయబా వుటా ఎగరవేసిన ఎమ్మెల్యే గురువారం మొదటిసారిగా మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు ఇష్టం... నా అదృష్టం ఉంటే మంత్రిత్వ శాఖలో చోటు దక్కుతుందని వ్యాఖ్యానించారు. టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సైనికుల్లా పనిచేయడం, జగన్మోహన్ రెడ్డి పాలనని ప్రజలు ఛీ కొట్టడంతో తమ పార్టీ భారీ మెజార్టీతో గెలిచిందని హర్షం వ్యక్తం చేశారు. భారతీయ జనతాపార్టీని బూచిగా చూపించినప్పటికీ ముస్లింలు ఆలోచన చేసీ కూటమికి పట్టం కట్టారని కొనియాడారు. పార్టీ నాయకులు మద్దిరాల మ్యానీ, చిట్టిబాబు పాల్గొన్నారు.

అభినందించడానికి వచ్చిన వారికి అభివాదం చేస్తున్న నశీర్

## తప్పుకుంటారా? తప్పిస్తారా?

(మొదటి పేజీ తరువాయి)

తప్పించాలని పార్టీ అధిష్టానంపై వత్తిడి తేవడానికి సిద్ధమవుతున్నారు.మరోవైపు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డిసిసిబి) జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంఎస్)లకు ఐదేళ్లుగా ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ పద్ధతిలో పాలకవర్గాలను ప్రకటించడంపై టిడిపి తప్పుపట్టింది. రైతులకు ప్రాతినిధ్యం వహించాల్సిన ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల్లో ఎన్నికలు జరపకుండా వైసిపి ఐదేళ్లు కాలయాపన చేసింది. అంతేగాక పార్టీ విధేయులను చైర్మన్లుగా నియమించింది. దీంతో తక్షణం వీరిని తొలగించి ప్రత్యేక అధికారుల పాలన పెట్టాలని టిడిపి నాయకులు అధిష్టానంపై వత్తిడి తేనున్నారు. లేదా కొంత కాలం ఇదే పద్ధతి కొనసాగించాలని భావిస్తే వైసిపివారిని తొలగించి టిడిపి వారిని పాలకవర్గంలో నామినేట్ చేయాలని ఆ పార్టీ నుంచి కూడా డిమాండ్ వస్తోంది. గుంటూరు మిర్చి యార్డుతో పాటు జిల్లాలో రైతులకు సంబంధించి డిసిసిబి, డిసిఎంఎస్ కూడా కీలక సంస్థలుగా ఉన్నాయి. వీటిపై పట్టు సాధించాలంటే సమర్ధవంతమైన పాలకవర్గం ఉండాలని సీనియర్ టిడిపి నాయకులు అభిప్రాయ పడుతున్నారు. 1995 నుంచి 2004 వరకు, తిరిగి 2013 నుంచి 2018 వరకు డిసిసిబి, డిసిఎంఎస్‌లలో టిడిపికి గట్టి పట్టుండేది. ఈ పట్టు తిరిగి నిలబెట్టుకునేందుకు పలువురు నాయకులు దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో నామినేటెడ్ పోస్టులపై కూడా దృష్టిసారించిన టిడిపి నాయకులు ప్రస్తుతం ఉన్న వారిని తొలగించి కొత్త వారిని నియమించేందుకు త్వరలో ఉత్తర్వులు ఇస్తుందని టిడిపి నాయకులు చెబుతున్నారు.

## వైసిపిలో అంతర్మథనం

(మొదటి పేజీ తరువాయి)

పథకాలు తీసుకున్న ప్రజలకు 80 శాతంమంది ఉన్నారని, వీరంతాతమకే ఓటు వేస్తారన్న ధీమాతో తాము ఎవరిని ఎన్నికల్లో నిలబెట్టినా గెలుస్తామనే అతి విశ్వాసం వైసిపిని బాగా దెబ్బతీసింది. అభ్యర్థులను మార్చినా స్థానికులకు కాకుండా స్థానికేతరులకు ఎక్కువ అవకాశం ఇవ్వడం వల్ల పార్టీకి నష్టం జరిగింది. అభ్యర్థుల ఎంపికిలో పార్టీ జిల్లా నాయకులను ఎవ్వరీని సంప్రదించకుండా కేవలం 'ఐ ప్యాక్' బృందాలను, సిఎం వద్ద ఉన్న కోటరీ సూచనలకే పరిమితం అయ్యారని మాజీ ఎమ్మెల్సీ ఒకరు వ్యాఖ్యానించారు. లావు శ్రీకృష్ణదేవరాయులు, డొక్కా మాణిక్య వరప్రసాద్, క్రిస్టినా, కత్తెర సురేష్, ఉండవల్లి శ్రీదేవి, జంగా కృష్ణమూర్తి తదితరులు పార్టీని వీడినా ఎవ్వరూ పట్టించుకోలేదు. పంచాయతీలకు నిధులు లేకుండాచేయడంపై వైసిపి సర్పంచులే చాలామంది ఎన్నికల్లో పార్టీకి వ్యతిరేకంగా పనిచేశారన్న విమర్శలున్నాయి. సర్పంచ్‌లకు వైసిపి ప్రభుత్వం తగిన గౌరవం ఇవ్వకపోవడం తీవ్ర వ్యతిరేకతకు దారితీసింది. ఎడం చేత్తో సంక్షేమపథకాలు అమలు చేసి కుడిచేత్తే విద్యుత్ ఛార్జీల భారం మోపారన్న విమర్శలకు సమాధానం చెప్పలేకపోయామని వైసిపి నాయకులు అంగీకరిస్తున్నారు. అంతేగాక ల్యాండ్ టైటిలింగ్ యాక్టు తమను బాగా దెబ్బతీసిందంటున్నారు. రిజిస్ట్రేషన్లు చేయించుకుంటే జిరాక్సు కాపీలు ఇస్తారన్న ప్రచారం ప్రజల్లో తీవ్రభయాన్ని కల్గచేసిందనీ అంగీకరించారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, ఉద్యోగులు, నిరుద్యోగుల్లో అసంతృప్తి కూడా వైసిపికి నష్టంచేసిందని వాపోతున్నారు. ప్రభుత్వం ఏ రంగంపై దృష్టి సారించకుండా కేవలం సంక్షేమపథకాల అమలుకు ప్రాధాన్యమిచ్చి అభివృద్ధిని విస్మరించిందన్న విమర్శలు వైసిపికి తీవ్ర నష్టం కల్గించాయి. ప్రధానంగా రహదారుల అభివృద్ధిని పట్టించుకోకపోవడం,నీటి పారుదల రంగాన్ని విస్మరించడం, అత్యవసరమైన తాగునీటి పథకాలను కూడా పూర్తిచేయకపోవడం ప్రజలలో తీవ్ర వ్యతిరేకతకు దారితీసింది.

## ఫలితాలానంతర దాడులపై కేసులు

(మొదటి పేజీ తరువాయి)

పట్టుకుంటామని పేర్కొన్నారు. గురువారం వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో 72 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ ఆస్తులైన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్‌లపై దాడులు చేసినా, ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేసినా, వ్యక్తిగత దాడులకు పాల్పడినా కేసులు నమోదు చేసి జైళ్లకు పంపుతామని హెచ్చరించారు. ప్రజలెవ్వరూ కూడా రాజకీయ పార్టీల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే మాటలు మాట్లాడొద్దని, కవ్వింపు చర్యలకు పాల్పడొద్దని కోరారు. విజయోత్సవ ర్యాలీలకు దూరంగా ఉండాలని, నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## హత్య కేసులో ఇద్దరు నిందితులు అరెస్టు

ప్రజాశక్తి - మేడికొండూరు : అనుమానంతో జరిగిన హత్య కేసులో ఇరువురి ముద్దాయిలను మేడికొండూరు పోలీసులు గురువారం అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపారు. తుళ్లూరు డిఎస్పీ అశోక్ కుమార్ గౌడ్ తెలిపిన కథనం మేరకు గుంటూరు రూరల్ మండలం పెదపలకలూరు గ్రామానికి చెందిన తోట బాలకృష్ణ తన భార్యతో పొరుగున ఉన్న షేక్ రషీద్ వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడని అనుమానం పెంచుకున్నాడు. ఎలాగైనా అతనిని అంతమొందించాలని పథకం పన్నాడు. అందులో భాగంగా మే 30 న పెదపలకలూరు నుండి కారుపై తోట బాలకృష్ణ పేరేచర్ల కు వచ్చి, తిరుగు ప్రయాణమై వెళుతున్నాడు. పేరేచర్ల నుండి పలకలూరు వెళ్లే మార్గం మధ్యలో పేరేచర్ల పరిధిలోని పెట్రోల్ బంకు దగ్గరకు వచ్చే క్రమంలో ఎదురుగా ద్విచక్ర వాహనంపై షేక్ రషీద్ అతని స్నేహితుడు రసూలు ఇరువురు రావడానికి బాలకృష్ణ గమనించాడు. తన కారు వేగం పెంచి ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీ కొట్టాడు. ఈ సంఘటనలో ద్విచక్ర వాహనం మీద ఉన్న రషీదు, రసూలు ఇరువురు కింద పడిపోయారు. కోపం చల్లారని బాలకష్ణ కారు దిగి రసీదు పైన హత్యాయత్నం చేశాడు. ఈ సంఘటనలో రషీద్ మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన మేడికొండూరు పోలీసులు. కేసులో ప్రధానముద్దాయి తోట బాలకృష్ణ అతనికి సహకరించిన, ఎం కృష్ణ ఇరువురిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపారు. కార్యక్రమంలో మేడికొండూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ డి జయరావు, సబ్ ఇన్స్పెక్టర్ వాసు, పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైలు కిందపడి గుర్తు తెలియని మహిళ మృతి

ప్రజాశక్తి - నూజెండ్ల :మండలంలోని చింతలచెరువు గ్రామ సమీపంలో రైల్వే ట్రాక్‌పై గుర్తుతెలియని మహిళ మృతదేహాన్ని గుర్తించారు. ఆమె వయస్సు (55) వరకు ఉండవచ్చు. మృతురాలు ఎర్ర జాకెట్, పసుపు చీర ధరంచి ఉంది. మృతురాలిని పోస్ట్ మర్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించినట్లు నరసరావుపేట రైల్వే ఎస్ఐ సుబ్బారావు తెలిపారు. ఆమెను గుర్తిస్తే వినుకొండ రైల్వే పోలీసులు కానీ నరసరావుపేట రైల్వే పోలీసులను కానీ సంప్రదించాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి - తెనాలి :పట్టణంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందింది. తెనాలి నుంచి అంగలకుదురు వైపు ఎరువుల లోడుతో వెళుతున్న ట్రాక్టర్ చెంచుపేట ప్రాంతానికి చేరుకున్న సమయంలో ఓ మహిళ రోడ్డు దాటుతుండగా ఆమెను ట్రాక్టర్ ఢీ కొట్టింది. కిందపడిన మహిళ తలపై ట్రాక్టర్ చక్రం ఎక్కడంతో తల చిద్రమై ఆమె అక్కడికక్కడే మతి చెందింది. సమాచారం అందుకున్న పట్టణ త్రీ టౌన్ పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి, మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అవకతవకలపై విచారణ జరిపించాలి

**ప్రజాశక్తి-గుంటూరు** :గత ప్రభుత్వ హయాంలో విద్యా కానుక కిట్ల కొనుగోళ్ళు ద్వారా ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ వ్యవహారాలపై న్యాయ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని నూతన ప్రభుత్వాన్ని ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెన్నుపాటి మంజుల కోరారు. గురువారం ఏపీటీఎఫ్ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు కె.బసవలింగారావు అధ్యక్షతన జిల్లా కోర్ట్ ఎదురుగా ఉన్న సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో మంజుల మాట్లాడుతూ నూతన ప్రభుత్వానికి స్వాగతం చెబుతున్నామని, గత ప్రభుత్వం చేసిన తప్పులు చేయకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరారు. గత ప్రభుత్వం చివరి దశలో అక్రమంగా చేసిన బదిలీలు నిలుపు దల చేయాలని కోరారు. ఏపీటీఎఫ్ పూర్వ ప్రధాన కార్యదర్శి పి.పాండురంగ వరప్రసాదరావు మాట్లాడుతూ జీఓ 117ను రద్దు చేయాలని, 3,4,5 తరగతులు విలీన ప్రక్రియ వెనక్కి తీసుకోవాలని, తెలుగు, ఆంగ్ల మాధ్యమాలు రెండూ కొనసాగించాలని, మెగా డిఎస్సీకి నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు. సమావేశంలో ఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు షేక్.జిలాని, రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ చాంద్ బాషా, జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాలీద్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్ర రాజేశ్వరరావుకు ఘనంగా నివాళులు

**ప్రజాశక్తి - మంగళగిరి**

భారత స్వాతంత్ర సమరయోధుడు, సౌమ్యవాది, తెలంగాణ సాయుధ పోరాట నాయకుడు, భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నేత అమరజీవి చంద్ర రాజేశ్వరరావు 110 జయంతి కార్యక్రమాన్ని మంగళగిరి సిపిఐ పార్టీ కార్యాలయంలో గురువారం రాజేశ్వరరావు చిత్రపటానికి సిపిఐ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, నియోజవర్గ నాయకులు వై వెంకటేశ్వరరావు, నందం బ్రహ్మేశ్వర రావు, జాలాది జాన్ బాబు, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఏ ఆనోక్ బాబు, ఏఐటీయూసీ నాయకులు చిన్ని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ కృషి మరువలేనిది : గల్లా మాధవి

**ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎన్నికల్లో ఎమ్మార్పీఎస్ కార్యకర్తల కృషి మరువలేనిదని నూతన ఎమ్మెల్యే గళ్ళ మాధవి తెలిపారు. గురువారం చంద్రబాబు నివాసం వద్ద ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగను కలిసి తన గెలుపులో కీలక పాత్ర పోషించిన ఎమ్మార్పీఎస్ కు గళ్ళా మాధవి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ గతంలో అనేక సేవాకార్యక్రమాలు నిర్వహించిన మాధవి, నేడు ప్రజా ప్రజాప్రతినిధిగా సమర్థవంతంగా నిర్వర్తిస్తారన్న నమ్మకం తనకు ఉందని, పేదల మనిషి మాధవి అని మందకృష్ణ మాదిగ అభినందించారు.

## నూతన ప్రభుత్వానికి పిఆర్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం అభినందన

**ప్రజాశక్తి-గుంటూరు** :రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి, నూతన ప్రభుత్వ సారధిగా బాధ్యతలు స్వీకరించనున్న టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు, ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. నూతన ప్రభుత్వంలో రాష్ట్ర సమగ్ర పురోగతి సాధించాలని, అలాగే ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు సానుకూలంగా పరిష్కారం చేయాలని ఆకాంక్షించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**ప్రజాశక్తి - మాచర్ల** :తాళ్లపల్లి పవర్ గ్రిడ్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా బాలునికి తీవ్ర గాయాలయ్యాయి. తెలంగాణ ప్రాంతం నాగార్జునసాగర్ సమీపంలోని నెల్లికలు తండాకు చెందిన సావిటి బాలు మాచర్ల పట్టణంలోని సిమెంట్ వరలు తయారు చేసే కంపెనీలో పని చేస్తుంటాడు. ఎన్నికల సందర్భంగా తండాకు వెళ్లి రేపటినుండి పనిలోకి వెళ్లేందుకు ద్విచక్ర వాహనంపై భార్య కుమారుడుతో కలిసి మాచర్ల వస్తుండగా తాళ్లపల్లి వద్ద ప్రమాదం జరిగింది. ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఆవాహనంపై ఉన్న గుర్తు తెలియని వ్యక్తితో పాటు సావిటి బాలు 30 కూడా మృతి చెందాడు. తీవ్ర గాయాలయ పాలైన బాలుని అతని కుమారుడు ఈశ్వర్ ని మాచర్ల ప్రభుత్వాసుపత్రికి 108 ద్వారా తరలించి చికిత్స అందిస్తుండగా బాలు చనిపోయాడు. చనిపోయిన రెండో వ్యక్తి వివరాలు ఇంకా రాలేదు.

---

**COURT NOTICE**
**IN THE COURT OF THE HON'BLE IV ADDL.CIVIL JUDGE (SENIOR DIVISION):GUNTUR**
**I.A.No.64/2022 in I.A.No.228/2021 in O.S.No: 761/2014**

Between:
KHATIZA BEGUM & Others ... Petitioners/ Plaintiffs
AND
PATHAN SHA ALI KHAN( died) & Others ...Respondents /Defendants

To,
**R-8/D-8:** SYED ZUBAIDA, D/o.PATHAN SHA ALI KHAN, R/o.Ashuma Medicals Upstairs 2 nd floor, Bara Imam Panja Street, Guntur, Guntur Dist.

పై నెంబరు దావాలోని ఐ.ఎ.నెం.228/2021 పిటీషను లోని ఐ.ఎ.నెం.64/2022 లో 8వ రెస్పాండెంటు /ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు పంపించినను మీరు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు SubstituteService ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది: 21-06-2024న ఉ. గం. 10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ తరపు అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచు కొనవలయును. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:21-06-2024

**సయ్యద్ నబి జిలానీ,**
**పిటీషనర్లు/వాదులు తరపు అడ్వకేట్,**
**గుంటూరు, సెల్:98481 24646**

---

దావా సమన్లు
**IN THE COURT OF THE HON'BLE IV ADDL.CIVIL JUDGE (SENIOR DIVISION):: GUNTUR**
**OS No: 207/ 2012**

Between:
Chavali Nagendramma & Others ....Plaintiffs
And
Chavali Satyavathi and Others .... Defendants

To.
**D-8:** Marri Gopi Nath, S/o.late Samba Siva Rao,
**D-10:** Gairuboina Baby Shalini, W/o.Not Known,
Both are R/o.Chinakakani Village, Mangalagiri Mandal, Guntur Dist.

పై నెంబరు దావాలో 8 & 10వ ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:24-06-2024 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:24-06-2024

**జూపూడి రంగరాజు,**
**జూపూడి యజ్ఞ దత్,**
**వాది తరపు అడ్వకేట్స్,**
**రైలుపేట, గుంటూరు.**

---

**COURT NOTICE**
**IN THE COURT OF THE HON'BLE IV ADDL.CIVIL JUDGE (SENIOR DIVISION):GUNTUR**
**I.A.No.63/2022 in O.S.No: 761/2014**

Between:
KHATIZA BEGUM & Others ... Petitioners/ Plaintiffs
AND
PATHAN SHA ALI KHAN( died)& Others ...Respondents /Defendants

To,
**R-8/D-8:** SYED ZUBAIDA, D/o.PATHAN SHA ALI KHAN, R/o.Ashuma Medicals Upstairs 2 nd floor, Bara Imam Panja Street, Guntur, Guntur Dist.

పై నెంబరు దావాలోని ఐ.ఎ.నెం.63/2022 లో 8వరెస్పాండెంటు/ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు పంపించినను మీరు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది: 21-06-2024న ఉ.గం. 10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ తరపు అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచు కొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:21-06-2024

**సయ్యద్ నబి జిలానీ,**
**పిటీషనర్లు/వాదులు తరపు అడ్వకేట్,**
**గుంటూరు. సెల్:98481 24646**

---

మహారాజశ్రీ ఫ్యామిలీ కోర్టు, ఒంగోలు
**I.A NO : 1235/23**
IN
**F.C.OP 106/2021**

కొట్టే ప్రసాదబాబు ... పిటిషనరు
మరియు
కొట్టే లక్ష్మి శిరీషా @ పావని శిరీషా ...రెస్పాండెంట్

**To**
కొట్టే లక్ష్మి శిరీషా @ పావని శిరీషా
W/o ప్రసాద్ బాబు,డోర్ నెంబర్ : 1-3-111/23, కృష్ణవేణి హెూమ్స్, రెండోలైనుఎక్స్టెన్షన్, SVN కాలనీ గుంటూరు.

పై నెంబర్ గల IA No: 1235/23 లో పై మీ హాజరు నిమిత్తం శ్రీయుత కోర్టు వారు సమన్లు పంపినప్పటికీ మీరు ఉద్దేశపూర్వకంగా సమన్లు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున కోర్టు వారి ఉత్తర్వుల మేరకు నోటీసులను ఈ పేపరు ప్రకటన ద్వారా జారీ చేయడమైనది కావున మీరు తేది 19-06-2024 న పై కోర్టు వారి ఎదుట ఉదయం గం 10.30 నిమిషాలకు స్వయంగా హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షము లో తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియ జేయడమైనది.

**// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //**

**ఒంగోలు**
**తేది : 06-06-2024** ఇట్లు

**ఆళ్ల హరిబాబు**
**ఆళ్ల రవిచంద్ర**
**అడ్వకేట్స్, ఒంగోలు**
**సెల్ : 9848510650, 8886237590**

---

**మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**O.S. No. 54/2016**

షేక్ పకీర్ సాహెబ్ వగైరాలు ..వాదులు
**Vs**
ఆలమూరి మస్తాన్ (డైడ్) వగైరాలు ..ప్రతివాదులు

**To:**
**D5:** షేక్ పెద్ద కమల్ బీ **W/o.** చాంద్ బాషా, పెద్ద మసీదు బజారు, డోర్. నెం. 22-136, కట్ట కింద బజారు, వినుకొండ టౌను, పల్నాడు జిల్లా.

పై నెంబరు వాదులు దావా పరిహారం కోరి దావాదాఖలు చేసియున్నారు. కనుక మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్నచో **తే.25-07-2024** ది ఉదయం గం॥10-30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనవలెను. లేని యెడల మీకు పరోక్షంగా తీర్మానం చేయబడును.

**వడ్డమాని శ్రీనివాసశాస్త్రి**
స్థలం: దరిశి అడ్వకేట్, దరిశి. ప్రకాశం జిల్లా
**తేది: 06-06-2024** సెల్: 9440109385

---

**మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో...**
**Dispute No: 282/2022**

బిట్వీన్:
వెంకట తిరుమల చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, నరసరావుపేట. ...Disputant
V/S
చిట్టెటి చెంచు కృష్ణయ్య మరియు ఇతరులు. ...Opponents

Notice as per rule 50 of the A.P chitfund Rules 2008.

**Opponent 2)** చింతమళ్ళ ఏసమ్మ (age 46) W/o బొల్లేదు రాజశేఖర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ O/o అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ N.S.J.C, O&M సెక్షన్, సత్తెనపల్లి పోస్ట్, పల్నాడు జిల్లా.

**Opponent 4)** పొదిల గోపాలకృష్ణ (age 49) S/o పెద రామ కోటయ్య, రికార్డ్ అసిస్టెంట్, జిల్లా పరిషత్ హైస్కూల్, పెదమక్కెన గ్రామం, సత్తెనపల్లి మండలం, పల్నాడు జిల్లా.

పైన తెలిపిన Dispute కు సంబంధించి వెంకట తిరుమల చిట్ ఫండ్ కంపెనీ వారు మీపై చిట్ రిజిస్ట్రార్ గారి కోర్టులో పై నెం.పైన Dispute దాఖలుచేసి ఉన్నారు. అందుకు సంబంధించి ఎన్ని పర్యాయములు మీకు నోటీసులు జారీ చేసినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందు వలన పై నెం.Dispute లో మీకు నోటీసులు జారీ కాగలందులకు గాను ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియపరచవలసినదిగా కోర్టు వారు ఆర్డరు వేసినారు. కావున మీరు ది. 22-06-2024 న ఉదయం 10:30 నిమిషాలకు నరసరావుపేట చిట్ రిజిస్ట్రార్ గారి కోర్టులో స్వయంగా కానీ లేదా న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

వాయిదా ది. 22-06-2024.

**ఇట్లు.**
**మేనేజర్/ఫోర్ మెన్,**
**వెంకట తిరుమల చిట్ ఫండ్ P. LTD,**
**నరసరావుపేట పల్నాడు జిల్లా.**

---

**మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో...**
**Dsipute No: 278/2022**

బిట్వీన్:
వెంకట తిరుమల చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, నరసరావుపేట. ...DHR
V/S
అట్ల వెంకట శివ బ్రహ్మారెడ్డి మరియు ఇతరులు. . ...Opponents

**Notice as per rule 50 of the A.P chitfund Rules 2008.**

**Opponent 2)** బందలపాటి శ్రీనివాసరావు (age 41) S/o శివశంకరరావు ఫ్లాట్ నెం.404, శ్రీకర్ టవర్స్ అపార్ట్మెంట్, 3/2 కృష్ణానగర్, గుంటూరు.

**Opponent 3)** బందలపాటి వెంకటేశ్వరరావు (age 45) S/o శివశంకరరావు ఫ్లాట్ నెం.404, శ్రీకర్ టవర్స్ అపార్ట్మెంట్, 3/2 కృష్ణానగర్, గుంటూరు.

పైన తెలిపిన Dispute కు సంబంధించి వెంకట తిరుమల చిట్ ఫండ్ కంపెనీ వారు మీపై చిట్ రిజిస్ట్రార్ గారి కోర్టులో పై నెం.పైన Dispute దాఖలు చేసి ఉన్నారు. అందుకు సంబంధించి ఎన్ని పర్యాయములు మీకు నోటీసులు జారీ చేసినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందు వలన పై నెం. Dispute లో మీకు నోటీసులు జారీ కాగలందులకు గాను ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియపరచవలసిందిగా కోర్టు వారు ఆర్డరు వేసినారు. కావున మీరు ది. 22-06-2024 న ఉదయం 10:30 నిమిషాలకు నరసరావుపేట చిట్ రిజిస్ట్రార్ గారి కోర్టులో స్వయంగా కానీ లేదా న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

వాయిదా ది. 22-06-2024.

**ఇట్లు.**
**మేనేజర్/ఫోర్ మెన్,**
**వెంకట తిరుమల చిట్ ఫండ్ P. LTD,**
**నరసరావుపేట పల్నాడు జిల్లా.**

---

**మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో...**
**E.P NO 12/2023 IN Dispute No: 13/2016.**

బిట్వీన్:
వెంకట తిరుమల చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, నరసరావుపేట. ... DHR
V/S
షేక్. మహబూబ్ బాషా మరియు ఇతరులు ...JDRS

**JDR-2)** షేక్ ఖాజావలి (Age 42) S/o దాదా సాహెబ్ ఫ్లాట్ నెం.402, మున్నా టవర్స్, నాగూర్ వలి థియేటర్ వెనుక, పనసతోట, నరసరావుపేట, పల్నాడు జిల్లా.

**JDR-3)** షేక్ మహమ్మద్ ఖాసిం ఖాదర్ బాషా (Age 33) S/o ఫజుల్లా, అలియాస్ భాషా, నగల వ్యాపారం, C/o న్యూ బాబు జ్యువెలర్స్, గీత మందిరం వద్ద, నరసరావుపేట, పల్నాడు జిల్లా.

పైన తెలిపిన Dispute No. 13/2016 కు సంబంధించి వెంకట తిరుమల చిట్ ఫండ్ కంపెనీ వారు మీపై నరసరావుపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో E.P దాఖలు చేసి ఉన్నారు. అందుకు సంబంధించి ఎన్ని పర్యాయాలు మీకు నోటీసులు జారీ చేసినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందు వలన పై నెం. E.P 12/2023 లో మీకు అండర్ సెక్షన్ 21 రూల్ 37 సిపిసి ప్రకారం నోటీసులు జారీ కాగలందులకు గాను ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియపరచవలసినదిగా కోర్టు వారు ఆర్డరు వేసినారు. కావున మీరు ది. 24-06-2024 న ఉదయం 10:30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ లేదా న్యాయవాది గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీపై పరోక్షముగా విచారించి తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

వాయిదా ది. 24-06-2024.

**ఇట్లు.**
**ముత్తవరపు వెంకటేశ్వర్లు చౌదరి,**
**డిహెచ్ఆర్/ పిటిషనర్ తరపు న్యాయవాది,**
**నరసరావుపేట పల్నాడు జిల్లా.**

---

**మహారాజశ్రీ సత్తెనపల్లి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో**
**O.S NO. 8/2022**

బిట్వీన్
పులికొండ రాధాకృష్ణ మూర్తి ..... వాది
వర్సెస్
పుల్లపంతుల సోమేశ్వరరావు మరియు వగైరాలు ..... ప్రతివాదులు

To,
**D1.** పుల్లపంతుల సోమేశ్వరరావు తండ్రి రామకృష్ణారావు, R/o. సత్తెనపల్లి టౌన్ మరియు మండలం, పల్నాడుజిల్లా.
**D3.** పుల్లపంతుల వెంకట రమణమూర్తి తండ్రి రామకృష్ణారావు, R/o. ఫ్లాట్ నెం.1-B, డోర్ No. 5-72-57, రాగ సుధా రెసిడెన్సీ, రెండవ లైను, పండరిపురం, గుంటూరు టౌన్ మరియు మండలం గుంటూరు జిల్లా

పై నెంబరు గల దావా నిమిత్తం శ్రీ కోర్టు వారు మి యొక్క హాజరు నిమిత్తము ది 18-06-2024 వ తేదీకి వాయిదా వేసియున్నారు.కావున వాయిదా తేదీన పై తెలిపిన కోర్టులో ఉదయం 10.30 ని:లకు స్వయముగా గాని లేదా వకీలు ద్వారా గాని హజరయి మి యొక్క ఆక్షేపణలు తెలుపు కోవలయును.లేనిచో మీ పై పరోక్షముగా తీర్మానించబడుననీ ఇందు మూలముగా తెలియ జేయడమైనది .

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేదీ.18.06.2024

**మారూరి లింగారెడ్డి,**
**వాది తరుపు న్యాయవాది, సత్తెనపల్లి .**
**సెల్ 9396896789**

---

**CHANGE OF NAME**

**I, Marri Gopi Chend (old Name) S/o Marri Adinarayana, R/o D.No.5-500B/ 44,Dr Anjaneya Colony, 6th lane, Mangalagiri -522503, Guntur Dt, A.P, India.Have changed my name as MARRI GOPI CHAND ( NEW NAME) Hereafter my name is Known as MARRI GOPI CHAND ( NEW NAME) S/o Marri Adinarayana.**

---

**CHANGE OF NAME**

I, **LAKSHMI KARMURI** D/o. Karumuru Somareddy, Resident of 7-1-22/5, Flat No.104, Sai Mahesh Residency, Ganganammapeta, Tenali, Guntur District, A.P - 522201, have changed my son's name from **"RAJMOHAN MOHITH REDDY"** (Old Name) to **"KARMURI MOHITH REDDY"** (New Name). Here after **"RAJMOHAN MOHITH REDDY" (Old Name)** known and called as **"KARMURI MOHITH REDDY" (New Name).**

## సచివాలయంలో కంప్యూటర్లను ధ్వంసం చేసిన టిడిపి నాయకుడు

ప్రజాశక్తి - బెల్లంకొండ

మండలంలోని వన్నాయపాలెం గ్రామ సచివాలయంలోని కంప్యూటర్లను గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు పిన్నిబోయిన శ్రీనివాసరావు గురువారం ధ్వంసం చేశారు. దీనిపై గ్రామ కార్యదర్శి కె.శ్రీనివాసరావు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశామనియ ఎస్సై ఎస్.రాజేష్ తెలిపారు. ఇదిలా ఉండగా గ్రామంలో ఘర్షణలకు అవకాశం ఉందని ముందే భావించిన పోలీసులు ఒక కానిస్టేబుల్‌ను పెట్టారు. ఆ కానిస్టేబుల్ సైతం సచివాలయం వద్దే ఉన్నారు. మధ్యాహ్నం వేళ సిబ్బంది అంతా భోజనానికి వెళ్లగా డిజిటల్ అసిస్టెంట్ మాత్రమే సచివాలయంలో ఉన్నారని, ఆ సమయంలో వచ్చిన పిన్నిబోయిన శ్రీనివాసరావు కంప్యూటర్లను ధ్వసం చేశారని, కానిస్టేబుల్ అడ్డుకోబోయినా అదుపు కాలేదని స్థానికులు చెబుతున్నారు.

## 60.2 మిల్లీమీటర్ల వర్షపాతం

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం రాత్రి నుంచి గురువారం తెల్లవారుజాము వరకు 60.2 మిల్లీమీటర్ల వర్షంపాతం నమోదైనట్లు సంబంధిత అధికారి ఈశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈనెల మూడో తేదీన 45.6 మిల్లీమీటర్ల వర్షం కురిసిందన్నారు. తాజా వాతావరణంతో మండలంలో ఖరీఫ్ సాగు పనులకు రైతులు సన్నద్ధమవుతున్నారు.

## రెండ్రోజులకు మించి జ్వరం వస్తే..

ప్రజాశక్తి - క్రోసూరు

మలేరియా మాసోత్సవాల సందర్భంగా మండలంలోని పెరికపాడు తండాలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్య విస్తరణాధికారి ఎస్.శాంసన్ మాట్లాడుతూ ఇంటి చుట్టు పక్కల నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, దోమతెరలు వాడాలని స్థానికులకు సూచించారు. ఖాళీ పాత్రల్లో నీటి నిల్వలు లేకుండా చేయాలన్నారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి షేక్ బేగ్ మాట్లాడుతూ రెండ్రోజులకు మించి జర్వంతో బాధపడుతున్న వారు సమీప ఆరోగ్య కేంద్రంలో సంప్రదించాలి సూచించారు. ఫ్రైడే డ్రై డే పాటించాలన్నారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ షేక్ అమీర్, ఆరోగ్య కార్యకర్త మల్లేశ్వరి, గ్రామ కార్యదర్శి వెంకయ్య, అంగన్వాడీ టీచర్ మాధవి, ఆశాలు పాల్గొన్నారు.

# ఐక్య పోరాటాలతో సమస్యల పరిష్కారం

- సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయ్‌కుమార్
- మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటి ఎన్నిక

ప్రజాశక్తి సత్తెనపల్లి టౌన్

కార్మికులు ఐకమత్యంతో ఉంటేనే సమస్యలను పరిష్కరించుకోగలరని సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయ్‌కుమార్ అన్నారు. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ సమావేశం స్థానిక పుతుంబాక భవన్‌లో గురువారం నిర్వహించారు. సమావేశానికి యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రకళ అధ్యక్షత వహించగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ నేటి రాజకీయ పరిస్థితు నేపథ్యంలో కార్మిక సంఘాలపై బృహత్తర బాధ్యత ఉందని చెప్పారు. బండెడు చాకిరీ చేస్తున్నా చాలీచాలని జీతాలతో సరిపెట్టుకోవాల్సి వస్తోందని, మరోవైపు అధిక ధరలు జీవితాలను దుర్భరం చేస్తున్నాయని అన్నారు. కార్మికులకు కనీస వేతనాలు, ఇతర సదుపాయాల కల్పనలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా ఉంటున్నాయని, ఎన్ని ప్రభుత్వాలు మారినా వాటి కార్మిక వ్యతిరేక విధానాలు మాత్రం మారడం లేదని విమర్శించారు. ఈ నేపథ్యంలో కార్మికులు ఐక్యంగా ఉద్యమించి సమస్యలను పరిష్కరించుకోవాలని చెప్పారు. కార్మిక పోరాటాలకు సిఐటియు నిత్యం అండగా ఉంటుందన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న గుంటూరు విజయ్‌కుమార్

**నూతన కమిటీ ఎన్నిక**

యూనియన్ నూతన కమిటీని సమావేశంలో ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షులుగా పిట్టా జాన్, గౌరవాధ్యక్షులుగా ఎం.హరిపోతురాజు, కార్యదర్శిగా అంగలూరి ప్రభుకుమార్, సభ్యులుగా బి.రాజశేఖర్, డి.ఆంజనేయులు, సిహెచ్ సునీత, ఎన్.సుశీల, స్టీఫేన్, నాగమణి, రమేష్, చిరంజీవి, శ్రీను, కె.నాగేంద్రరావు ఎన్నికయ్యారు. సమావేశంలో సిఐటియు నాయకులు షేక్ శిలార్, జె.రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలపై హామీలు.. పట్టంగట్టిన ఓటర్లు..

- మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచిన జీవీ ఆంజనేయులు
- నియోజకవర్గ చరిత్రలో మునుపెన్నడూ లేనంత మెజారిటి

ప్రజాశక్తి - వినుకొండ

తాజా ఎన్నికల్లో ఎన్నడూ లేనంతగా 30,276 ఓట్ల భారీ మెజార్టీతో కూటమి తరుపున టిడిపి అభ్యర్థి జీవీ ఆంజనేయులు విజయం సాధించారు. వైసిపి పాలనలో అభివృద్ధిని విస్మరించారనే అంశంతోపాటు స్థానిక సమస్యలపైనా ఆయన ప్రధానంగా హామీలిచ్చి ఓటర్లను ఆకర్షించగలిగారు. తామొస్తే నియోజకవర్గ కేంద్రమైన వినుకొండతోపాటు, నియోజకవర్గం మొత్తాన్ని అభివృద్ధి చేస్తామని, ప్రధానంగా వినుకొండ పట్టణానికి శాశ్వతంగా తాగునీటి సమస్యను పరిష్కరిస్తామనే హామీ ప్రజల్లో ఆదరణకు కారణమని తెలుస్తోంది. దీంతోపాటు వినుకొండ కొండపై ఘాట్ రోడ్డు నిర్మాణం, రామలింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణం పూర్తిచేయడంతో పాటు టిడ్కో ఇళ్లను అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే లబ్ధిదారులకు ఇస్తామని జీవీ ఆంజనేయులు ప్రధానంగా తన ప్రచారాల్లో హామీ ఇచ్చారు. ఎన్ఎస్పీ కాలనీలోని 22 ఎకరాల్లో టిటిడి కళ్యాణ మండపం, పార్క్, ఇండోర్ ఔట్డోర్ స్టేడియం, కూరగాయల మార్కెట్, షాపింగ్ కాంప్లెక్స్, షాదీఖానా, ప్రభుత్వ కార్యాలయాలు, తదితర భవనాల నిర్మాణాలు చేపడతామని చెప్పారు. స్థానికంగా సిసి రోడ్లు, డ్రెయిన్లు నిర్మాణం చేపడతామని మాటిచ్చారు. అధికారంలోకి రాగానే అర్హత ప్రామాణికంగా పట్టణ ప్రజలకు రెండు సెంట్లు నివాస స్థలం ఇస్తామని, ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక చేయూత అందించేలా చూస్తామని హామీనిచ్చారు.

బొల్లాపల్లి మండలంలో వరికపొడిసెల ప్రాజెక్టును పూర్తి చేసి పలు మండలాల సాగు, తాగునీటి అవసరాలను శాశ్వతంగా పరిష్కరిస్తామనేది జీవీ ఆంజనేయులు ప్రధాన హామీల్లో ఒకటి. వినుకొండ, నూజెండ్ల మండలాల్లో అవసరమైనచోట చెక్‌డ్యాములు, ఎత్తిపోతల పథకాలు, విద్యుత్తు సబ్‌స్టేషన్లు నిర్మించడంతోపాటు రైతులకు, కార్మికులకు యంత్ర పరికరాలు పనిముట్లు అందజేస్తామని చెప్పారు. వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయిలు వేయించి నిత్యం శుద్ధమైన తాగునీరు అందించే చర్యలు తీసుకుంటామన్నారు. రూ.161 కోట్లతో వినుకొండ పట్టణానికి పథకం పనులు చేపడతామని చెప్పారు. ఏనుగుపాలెం రోడ్డు, నాగులవరం రాష్ట్ర రహదారి నిర్మాణమనే హామీనీ ఇచ్చారు. వీటన్నింటితోపాటు కూటమి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో ఓటర్లను ఆకర్షించారు. కార్మిక, ఉద్యోగ, వ్యాపార రంగాల్లోని వారికీ వారి సమస్యల పరిష్కారంపై హామీలివ్వడంతోపాటు ప్రచారంలోనూ ఈ అంశాలను బలంగా తీసుకెళ్లారు. దీంతో ఆయన్ను ఎమ్మెల్యేగా మూడోసారి గెలిపించడంతోపాటు వినుకొండ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా భారీ మెజార్టీని ప్రజలు అందించారు.

**మండలాల వారిగా వచ్చిన ఓట్ల మెజారిటి**

**శావల్యాపురం : 4,900**
**బొల్లాపల్లి : 1116**
**ఈపూరు : 5080**
**వినుకొండ టౌన్ : 9374**
**వినుకొండ రూరల్ : 3086**
**నూజెండ్ల : 6127**
**మొత్తం మెజారిటీ : 30,267**

## చంద్రబాబును కలిసిన జీవీ దంపతులు

టిడిపి అధినేత చంద్రబాబును ఉండవల్లిలోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు దంపతులు గురువారం కలిశారు. ఇటీవల ఎన్నికల్లో కూటమి భారీ విజయం సాధించడంపై శుభాకాంక్షలు తెలిపారు. వినుకొండ నుండి మూడోసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన జీవీ ఆంజనేయులును చంద్రబాబు అభినందించారు. అనంతరం జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ సిఎంగా చంద్రబాబు ప్రమాణస్వీకారం కోసం రాష్ట్రం వేయి కళ్లతో ఎదురుచూస్తోందని, జగన్ పాలనలో జరిగిన అరాచకాలు, అన్యాయాల్ని ఎప్పుడు చక్కదిద్దుతారా? అని జనం నిరీక్షిస్తున్నారని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికీ నిజాయతీగా ఆత్మపరిశీలన చేసుకోకుండా ప్రజలపై నిందలు చేయడం దివాళకోరుతున్నమన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పాటు పూర్తయిన తర్వాత పోలవరం, అమరావతి పునర్మిర్మాణం, పరిశ్రమలు, పెట్టుబడులకు ఆహ్వానంతో పాటు గడిచిన అయిదేళ్లుగా జరిగిన దుర్మార్గాలన్నింటినీ ఒక్కొక్కటిగా ఆధారాలతో సహా బయటపెట్టి చట్టప్రకారమే వైసిపి దొంగలముఠాపై చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

ఎన్.జి.ఓ కాలనిలోని మున్సిపల్ పార్కుకు డాక్టర్ కోడెల పేరుతోపాటు ఆర్చీకి వేసిన పసుపు రంగు

## బోర్డులపై కోడెల పేరు పునరుద్ధరణకు పూనుకున్న టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

2019లో వైసిపి అధికారం చేపట్టిన వెంటనే నరసరావుపేట పట్టణంలో డాక్టర్ కోడెల శివప్రసాదరావు చేపట్టిన అభివృద్ధి పనుల బోర్డులను ధ్వంసం చేశారు. ఇందులో భాగంగా రైల్వే అండర్ బ్రిడ్జికి పెట్టిన పేరు బోర్డుతో పలు అభివృద్ధి పనులకు పెట్టిన పేర్ల బోర్డులను వైసిపి నాయకులు కార్యకర్తలు పగులగొట్టారు. టిడిపి హయాంలో నిర్మించిన 200 పడకల హాస్పిటల్‌కు సైతం డాక్టర్ వై.ఎస్.ఆర్ జిల్లా హాస్పిటల్‌గా మార్చారు. సత్తెనపల్లి రోడ్డులోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణాన్ని జిల్లా క్రీడా ప్రాంగణంగా మార్చారు. లింగంగుంట్ల ఎన్ఎస్‌పి కాలనీలో సగం నిర్మాణం పూర్తి చేసుకున్న చిన్నపిల్లల ప్రభుత్వ ఆసుపత్రిని పూర్తి స్థాయిలో నిర్మించి జిల్లా పోలీసు కార్యాలయంగా మార్చారు. అయితే తాజాగా ఎన్నికల ఫలితాల నేపథ్యంలో వాటన్నింటినీ పునరుద్ధరించే పనిలో టిడిపి శ్రేణులు, కోడెల శివప్రసాదరావు అభిమానులు నిమగ్నమయ్యారు. కోడెల శివప్రసాదరావు పేరులో ఫ్లెక్సీలు ఏర్పాటుతోపాటు పసుపు రంగులు వేస్తున్నారు.

రైల్వే అండర్ బ్రిడ్జికి డాక్టర్ కోడెల శివప్రసాదరావు రైల్వే అండర్ బ్రిడ్జిగా పేరు మార్చి ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీ

తుళ్లూరు రైతులతో విజయనగరం ఎంపి అప్పల నాయుడు

## రాజధాని రైతులతో విజయనగరం ఎంపి

ప్రజాశక్తి - తుళ్లూరు

విజయనగరం ఎంపి గా గెలుపొందిన కలిశెట్టి అప్పల నాయుడు గురువారం రాజధాని ప్రాంతం తుళ్లూరు రైతు దీక్షా శిబిరం వద్దకు వచ్చారు. రైతులు, మహిళలకు స్వీట్లు పంచారు. అమరావతి మహోద్యమంలో రైతులు, ప్రధానంగా మహిళలు కనబరిచిన ఆత్మ విశ్వాసం, ధైర్య సాహసాలు అందరినీ అబ్బుర పరిచాయని కొనియాడారు. ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజలు కూడా అమరావతికి మద్దతుగా నిలబడ్డారని చెప్పారు. మెడలో ఆకుపచ్చని కండువాతో రైతులతో కలిసి జై అమరావతి అని నినాదాలు చేశారు.

## డిఆర్‌పిలకు శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న రిసోర్స్ పర్సన్లు

స్థానిక పరీక్ష భవన్‌లో 60రోజుల ఎఫ్ఎమ్ జ్ఞాన ప్రకాష్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో భాగంగా డిఆర్‌పిలకు రెండ్రోజుల ఓరి యెంటేషన్ ప్రోగ్రామ్ ప్రారంభం అయ్యింది. కోర్స్ కోఆర్డినేటర్, డైట్ ప్రిన్సిపాల్ షైక్.సలీంభాషా ఆధ్వర్యంలో, సీనియర్ డైట్ ఫ్యాకల్టీ సుభాని, ఏఎంఓ సాయి ప్రసాద్ పర్యవేక్షణలో మొదటి రోజు ట్రైనింగ్ ప్రారంభం అయ్యింది. ప్రిన్సిపాల్ సలీం భాషా మాట్లాడుతూ రిసోర్స్ పర్సన్లు మండల స్థాయిలో మెరుగైన ట్రైనింగ్ ఇచ్చే విధంగా పూర్తి సన్నద్ధతతో ఉండాలని ఎటువంటి డివియేషన్స్‌కి ఆస్కారం ఇవ్వవద్దని కోరారు. గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. సీనియర్ డైట్ ఫ్యాకల్టీ టి.శ్రీనివాసరావు నేతత్వంలోని కెఆర్‌పి బృందం ఉబేదుల్లా బేగ్, ఎంవీ కోటేశ్వర రావు, రవితేజ దిశానిర్దేశం చేశారు. ట్రైనింగ్‌లో భాగస్వామ్యం వారందరికీ అసెస్మెంట్ కిట్లు పంపిణీ చేశారు.

# సార్వత్రిక ఎన్నికల్లో ప్రజాతీర్పు విప్లవాత్మకం

### నాదెండ్ల మనోహర్‌కు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జాస్తి సరళ బృందం శుభాకాంక్షలు

ప్రజాశక్తి-తెనాలి

తెనాలిలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి మార్కు అభివృద్ధిని కోరుకుంటున్నామని టిడిపి రాష్ట్ర మహిళా విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి జాస్తి సరళ అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో కూటమి నుంచి ఘన విజయం సాధించిన నాదెండ్ల మనోహర్‌ను జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం ఆమె కలిశారు. మనోహర్ గెలుపుపై హర్షం వ్యక్తం చేశారు. ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు వైసిపి నిరంకుశ పాలనకు సరైన గుణపాఠం చెప్పారని, అంతకు మించి ఆ ప్రభుత్వంపై ఉన్న వ్యిరేకతను ఓటు ద్వారా చూపించారన్నారు. గతంలో తెనాలి అభివృద్ధిపై మనోహర్ చెరగని ముద్ర వేశారని, ఎంపి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కూడా ఈ ప్రాంతం వారేనని, ఇరువురి సారథ్యంలో ఆంధ్రాప్యారిస్‌లో కూటమి మార్కు అభివృదిని కోరుకుంటు న్నామన్నారు. ఆమె వెంట పలురువు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు విప్లవాత్మకమని టిడిపి మహిళా విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జాస్తి సరళ అన్నారు. ప్రజాతీర్పు వైసిపి అధినేత జగన్ అసమర్ధ పాలనకు నిదర్శనమన్నారు. ప్రజలు కోరుకునేది సంక్షేమం ఒక్కటే కాదని, అభివృద్ధి కూడా అని ప్రజా చైతన్యం రుజువు చేసిందన్నారు. వాస్తవానికి వైసిపి దాడులు, హింసాత్మక దోరణికి భయపడి ప్రజలు ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను బయట పెట్టేందుకు ముందుగా సాహసించలేదని, ఎంతో ఓర్పుతో వేచి ఉండి ఓటు ద్వారా వారి వ్యతిరేకతను బహర్గతం చేశారన్నారు. మహిళల్లో ఓటింగ్ పెరిగిందని, అదిప్రభుత్వాపై వ్యతిరేకతకు నిదర్శనమన్నారు. దానికి కారణం నిత్యావసర వస్తువుల ధరలు గణనీయంగా పెరగటం, మహిళలపై వైసిపి పాలనలో జరిగిన దాడులేనన్నారు. కుటుంబ జీవితాన్ని చిన్నాభిన్నం చేస్తున్న మద్యాన్ని అరికడతామని, మద్య నిషేదం అమలు చేస్తామన్న వైసిపి సర్కార్ పూర్తిగా విషమైందని, పైగా వయోబేదం లేకుండా గంజాయి విక్రయాలు పెరిగిపోవటం, మహిళలు ఒంటరిగా బయటకు వచ్చే పరిస్థితి లేకపోవటమే మహిళల ఆగ్రహానికి కారణమన్నారు. ఇది ప్రజా విజయమని, కూటమికి ఘన విజయం అందించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. అదే సమయంలో కూటమి మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం ఖచ్చితంగా అమలు చేస్తుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు మహిళలకు ఆస్థిలో సమాన హక్కు కల్పిస్తే, చంద్రబాబునాయుడు మహిళా సాధికారత కోసం వారు బ్యాంకింగ్ రంగంలో రాణించేలా పొదుపు సంఘాలకు ఆధ్యుడయ్యారని, కొత్తగా ఏర్పడే ప్రభుత్వంలో కూడా మహిళా సాధికారతకు పెద్దపీట ఉంటుందన్నారు.

మనోహర్‌ను అభినందిస్తున్న జాస్తి సరళ బృందం

# ప్రాధాన్యతా క్రమంలో నియోజకవర్గ సమ్యలను పరిష్కరిస్తా

### పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్

ప్రజాశక్తి - పొన్నూరు

తెలుగుదేశం, జనసేన-బీజేపీ కూటమకి రాష్ట్ర ప్రజలు చారిత్రాత్మక విజయాన్ని అందించారని పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. చింతలపూడి లోని ధూళిపాళ కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వై యస్ జగన్ మోహన్ రెడ్డి వంద సిద్ధం సభలు పెట్టినా, అధికార దుర్వినియోగానికి పాల్పడినా, పోలీసు అధికారులను చెప్పుచేతల్లో పెట్టుకొని ప్రతిపక్ష అభ్యర్థులపై ప్రయోగించినా, నడిరోడ్డుపై ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసినా ప్రజలు కూటమివైపు నిలబడ్డారని అన్నారు ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి వై నాట్ 175 అని పిలుపు ఇస్తే.. కనీసం 10 శాతం సీట్లు కూడా దక్కలేదని ఎద్దేవా చేశారు. 5 ఏళ్ల క్రితం ప్రజావేదిక కూల్చివేయడం ద్వారా జగన్మోహన్ రెడ్డి పతనానికి నాంది పడిందన్నారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సాక్షిగా రాజధాని అమరావతికి మద్దతు ఇచ్చి తీరా గెలిచిన తర్వాత ఏ విధంగా మూడు ముక్కలాటలు ఆడారో అందరికీ తెలుసన్నారు. ప్రతిపక్షంలో ఉండగా అమరావతిపై కులాలు, మతాల చిచ్చుపెట్టి, ఇన్ సైడర్ ట్రేడింగ్ అంటూ ఆరోపణలు చేసి ఒక్కటి కూడా నిరూపించలేదని.. జగన్ తప్పుడు ప్రచారాలను అప్పట్లోనే ప్రజల ముందుంచామని తెలియజేశారు. ప్రజల ఆస్తులకు కాపలాదారుడుగా ఉండాల్సిన జగన్ మోహన్ రెడ్డి.. సంక్షేమం పేరుతో ఏ విధంగా నిధులు దోపిడీ చేశాడో గత 5 ఏళ్లలో చూశామని.., పథకాల విషయంలో ప్రజాసంక్షేమం కంటే తన సంక్షేమం చూసుకున్నాడని విమర్శించారు. ఇసుక దోపిడీకి పాల్పడటంతో వేలాది మంది పేదలు ఉపాధి కోల్పోయారని.. 2019-24 మధ్య పేదలకు పనిలేకుండా పోయింది. ప్రజలపై ధరల భారం వేశారని ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మండిపడ్డారు. వైసీపీ నిరంకుశ పాలనను తరిమికొట్టాలనే సంకల్పంతో.. పోలింగ్ రోజున సరైన సౌకర్యాలు లేకపోయినా గంటల తరబడి క్యూలోనిలబడి ఓట్లు వేసి ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనంగా నిలిచారని కొనియాడారు. పొన్నూరు నియోజకవర్గంలో టీడీపీ-జనసేన-బీజేపీ అభ్యర్థిగా నాకు దాదాపు 33వేల ఓట్ల మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించారని.. ఈ సందర్భంగా టీడీపీ-జనసేన-బీజేపీ నాయకులందరికీ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్నర్ మీటింగ్స్‌లో తమ దృష్టికి వచ్చిన సమస్యలతో పాటు నియోజకవర్గంలోని వివిధ సామాజిక వర్గాల సమస్యలను ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరిస్తామన్నారు. వైసీపీ హయాంలో పొన్నూరులో అభివృద్ధి పేరుతో సాగించిన అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే దేవాలయాల ఆస్తులు కొట్టేసేందుకు తెచ్చిన చీకటి జీవోలను రద్దు చేస్తామని అన్నారు.. నియోజకవర్గంలో గ్రావెల్ తవ్వకాలను ప్రోత్స హించేది లేదని ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ స్పష్టం చేశారు. శేకూరు వంటి గ్రామాల్లో ఒక్క తట్ట గ్రావెల్ తవ్వకుండా చర్యలు తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన దాడులు, దౌర్జన్యాలు, హత్యలపై అవసరమైతే సీఐడీ విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుంటా మన్నారు. కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

నసీర్‌కు శాలువా కప్పి అభినందనలు తెలియజేస్తున్న మున్నా

## ఎమ్మెల్యే నసీర్ అహ్మద్‌కు మున్నా శుభాకాంక్షలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన నసీర్ అహ్మద్‌కు జైన్ పబ్లిక్ స్కూల్ అధినేత మున్నా అభినందనలు తెలిపారు. గురువారం నసీర్‌ను కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అత్యధిక మెజారిటీతో ప్రజలు గెలిపించారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నసీర్ అహ్మద్ మాట్లాడుతూ తన గెలుపునకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

మనోహర్‌కు అభినందననలు తెలుపుతున్న పూర్ణచంద్ తదితరులు

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి వాణిజ్య విభాగం

ప్రజాశక్తి - తెనాలి

సార్వత్రిక ఎన్నికలలో గతంలో ఎన్నడూ లేని మెజారిటీతో ఘన విజయం సాధించిన ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్ ను టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి ఈదర వెంకట పూర్ణచంద్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే ను అభినందించారు. గురువారం బోస్ రోడ్డులోని జనసేన పార్టీ కార్యాలయంలో పోలింగ్ తీరుపై వారు కొద్ది సేపు ముచ్చటించుకున్నారు. తన విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ మనోహర్ కతజ్ఞతలు తెలిపారు. మనోహర్ ను కలిసిన వారిలో ఈదర శ్రీనివాసరావు, కాకుమాను ఉపేంద్ర, గుమ్మడి ప్రసాద్, జేడి శివరామరాజు ఉన్నారు .

## నాగబాబుకు అభినందనలు

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి లోని జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబుని కలిసి జరిగిన ఎన్నికలలో జనసేన పార్టీ పోటీ చేసిన 21 అసెంబ్లీ సీట్లు రెండు పార్లమెంటు సీట్లు పై ఘనవిజయం సాధించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేసి నాగేంద్రబాబుకి గురువారం మంగళగిరి నియోజకవర్గ నియోజవర్గ కాపు సంక్షేమ సేన నాయకులు టీ కొండలరావు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాగేంద్రబాబు మాట్లాడుతూ జనసేన పార్టీ నాయకులు కాపు సంక్షేమ సేన నాయకులు నారా లోకేష్ భారీ మెజారిటీతో ఘన విజయం సాధించేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కాపు సంక్షేమ సేన నియోజకవర్గ అధ్యక్షుడు జనసేన పార్టీ నాయకుడు తిరుమల శెట్టి కొండలరావుకి అభినందనలు తెలిపారు.

## చిన్న వానొచ్చిన రాకపోకలు చిరాకే..!

**ప్రజాశక్తి - నాదెండ్ల**

మండలంలోని తూపాడు సమీపంలోని ఫై ఓవర్‌పై కొద్దిపాటి వర్షానికే నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. 2017లో ఈ బ్రిడ్జిని నిర్మించారు. వర్షం పడ్డప్పుడల్లా బ్రిడ్జిపై నీళ్లు నిలబడి బ్రిడ్జి దెబ్బతినే అవకాశం ఉందని స్థానికులంటున్నారు. తూబాడుకు అతి చెరువులో ఉన్న ఈ బ్రిడ్జిపై వ్యర్థాలు సైతం చేరడంతో వాటితో కలిసిన నీరు రాకపోకల సందర్భంలో ప్రయాణికులను తీవ్ర అసౌకర్యానికి గురిచేస్తోంది. సాతులూరు నుండి తిమ్మాపురం, నాదెండ్ల, గణపవరం, చిలకలూరిపేట వైపు వెళ్లేవారంతా ఈ బ్రిడ్జిమీదుగానే ప్రయాణం చేయాల్సి ఉంటుందని, అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**ప్రజాశక్తి - రెంటచింతల**

ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించిన నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా త్వరలోనే ప్రమాణ స్వీకారం చేపట్టనున్న చంద్రబాబు నాయుడు ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని గురజాల తాలూకా ఎపిఎన్‌జీవో అసోసియేషన్ అధ్యక్షులు కె.నాగరాజు కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ సిపిఎస్ విధానంలో కచ్చితమైన నిర్ణయం తీసుకోవాలని, ఉద్యమాల్లో పాల్గొన్న సమయంలో గత ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, అంగనవాడి, ఆశా వర్కర్లకు, అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు పెంచి ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు ఇవ్వాలని, రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ సకాలంలో అందేలా చూడాలని కోరారు.

## సందిగ్ధంలో వాలంటీర్లు

**ప్రజాశక్తి - రెంటచింతల**

ఎవరి మాటలో విని రాజీనామాలు చేస్తే తినే తిండిలోరాయి వేసుకున్నట్లుగా ఉందని కొందరు వాలంటీర్లు వ్యాఖ్యానిస్తున్నారు. మండలంలో 61 మంది వాలంటీర్లు రాజీనామా చేసి ప్రస్తుతం ఖాళీగా ఉంటున్నారు. మిగతా వారంతా నెలవారి పారితోషికాలు తీసుకుంటున్నా తాము మాత్రం రోడ్డున పడ్డామని ఆవేదనతో ఉన్నారు. రాజీనామా చేసిన వారిని కొత్త ప్రభుత్వం మళ్లీ తీసుకుంటుందా? లేదా? అనే సందిగ్ధంలో కొందరు వాలంటీర్లున్నారు.

## తీగలకు అడ్డంగా ఉన్న చెట్ల తొలగింపు

**ప్రజాశక్తి - మాచర్ల**

పట్టణంలోని 13, 14 వార్డుల్లో సిమెంట్ ఫ్యాక్టరీ గోడల వెంబడి ఉన్న విద్యుత్ తీగలకు అడ్డుగా ఉండి సరఫరాకు అంతరాయం కలిగిస్తున్న చెట్లను విద్యుత్ శాఖ ఎడిఇ రామయ్య గురువారం తొలగింపజేశారు. కెసిపి కాంపౌండ్ వాల్ పక్కన ఉన్న చెట్లు ఎక్కువగా పెరగటం వలన ఆవి తగిలి సరఫరాకు తీవ్ర అంతరాయం వస్తోందన్నారు. వర్షం కురిసినప్పుడు సమస్య మరి ఎక్కువగా ఉంటోందని, అందుకే కొట్టిస్తున్నామని చెప్పారు. ఇళ్ల ముందుగాని, వ్యాపార సముదాయల ముందర చెట్లు పెరిగి విద్యుత్ తీగలకు తగులుతుంటే సంబంధిత ఇంటి యాజమానులు వాటిని తొలగించాలని కోరారు. లేకుంటే వర్షాకాలంలో ఇబ్బందులు వస్తాయన్నారు.

# మంచి పట్టు ఇచ్చిన మాచర్ల పట్టణం

- **ప్రత్యర్థికంటే రెండింతలు అధికంగా టిడిపికి ఓట్లు**
- **మునుపెన్నడూ లేనంత భారీ మెజారిటీ సాధించిన బ్రహ్మారెడ్డి**

**ప్రజాశక్తి - మాచర్ల**

నియోజకవర్గ కేంద్రమైన మాచర్ల పట్టణంలో టిడిపి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డికి 23,911 ఓట్లు, వైసిపి అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి 11,416 ఓట్లు, ఇతర అభ్యర్థులకు 1,235 ఓట్లు వచ్చాయి. మాచర్ల పట్టణంలో జూలకంటి బ్రహ్మారెడ్డికి 12,495 ఓట్ల మోజారిటీ లభించింది. మాచర్ల రూరల్‌లో బ్రహ్మారెడ్డికి 20,728 ఓట్లు, రామకృష్ణారెడ్డికి 16,266 ఓట్లు, ఇతరులకు 1,378 ఓట్లు వచ్చాయి. రూరల్‌లో బ్రహ్మారెడ్డికి 4,462 ఓట్ల మోజారిటీ లభించింది. వెల్దుర్తి మండలంలో బ్రహ్మారెడ్డికి 17,753 ఓట్లు, రామకృష్ణారెడ్డికి 16,131 ఓట్లు, ఇతరుఏలకు 1,120 ఓట్లు వచ్చాయి. ఈ మండలంలో బ్రహ్మారెడ్డికి 1,622 ఓట్ల మోజారిటీ లభించింది. దుర్గి మండలంలో బ్రహ్మారెడ్డికి 20,489 ఓట్లు, రామకృష్ణారెడ్డికి 14,745 ఓట్లు, ఇతరులకు 930 ఓట్లు వచ్చాయి. ఈ మండలంలో బ్రహ్మారెడ్డికి 5,744 ఓట్ల మోజారిటీ లభించింది. రెంటచింతల మండలంలో బ్రహ్మారెడ్డికి 16,491 ఓట్లు, రామకృష్ణారెడ్డికి 14,439 ఓట్లు, ఇతరులకు 1,011 ఓట్లు వచ్చాయి. ఈ మండలంలో బ్రహ్మారెడ్డికి 2,052 ఓట్ల మోజారిటీ లభించింది. కారంపూడి మండలంలో బ్రహ్మారెడ్డికి 21,669 ఓట్లు, రామకృష్ణారెడ్డికి 15,125 ఓట్లు, ఇతరులకు 1,139 ఓట్లు వచ్చాయి. ఈ మండలంలో బ్రహ్మారెడ్డికి 6,544 ఓట్ల మోజారిటీ లభించింది. పోస్టల్ బ్యాలెట్స్‌లో బ్రహ్మారెడ్డికి 1,372 ఓట్లు, రామకృష్ణారెడ్డికి 973 ఓట్లు, ఇతరులకు 42 ఓట్లు వచ్చాయి. పోస్టల్ బ్యాలెట్స్‌లో కూడా బ్రహ్మారెడ్డికి 399 ఓట్ల మోజారిటీ లభించింది. మొత్తంగా మాచర్ల పట్టణంలో తిరుగులేని మెజార్టీని అందించింది. ప్రత్యర్థికంటే రెండింతలు పైగా ఓటర్లు టిడిపివైపు మొగ్గు చూపారు. దీంతో 33,318 ఓట్లతో నియోజకవర్గంలోనే ఇప్పటి వరకూ అత్యంత భారీ మెజార్టీతో బ్రహ్మారెడ్డి విజయాన్ని కైవసం చేసుకున్నారు.

**ఆ చట్టమే ఓట్లను తెచ్చిందా?**

తాజా ఎన్నికల్లో రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి గెలుపులో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పాత్రపై సర్వత్రా చర్చ జరుగుతోంది. రైతుల పాస్‌బుక్‌లపై జగన్‌మోహన్‌రెడ్డి బొమ్మ వేయటం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వస్తే తమ భూములు, స్థిరాస్తులపై ప్రభుత్వానికి ప్రత్యేక హక్కులు వస్తాయాని, తద్వారా తమ ఆస్తులపై ప్రభుత్వం తనఖాకు వెళుతుందని విశేషంగా ప్రచారం జరిగింది. ఈ భయం ప్రజల్లోనూ వచ్చింది. దీనికి తోడు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయాలని న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. తాము అధికారంలోకి రాగనే రద్దు చేస్తామని తమ ఎన్నికల ప్రచారంలో టిడిపి, జనసేన అధినేతలు చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ప్రకటించారు. దీంతోపాటు ఈ అంశంపై ఎక్కడికక్కడ అభ్యర్థులు, ఆయా పార్టీల శ్రేణులూ విస్తృతంగా ప్రచారం చేశారు. ప్రభుత్వం మీద, స్థానికంగా ఉండే నేతలపై ఉన్న వ్యతిరేకతకుతోడు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ భయం సైతం ఓటర్లను కూటమి వైపు మళ్లించిందని తెలుస్తోంది.

## చంద్రబాబును కలిసిన బ్రహ్మారెడ్డి

**ప్రజాశక్తి - విజయపురిసౌత్**

టిడిపి అధినేత చంద్రబాబును ఉండవల్లిలోని ఆయన నివాసంలో మాచర్ల ఎమ్మెల్యేగా గెలుపొందిన జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బ్రహ్మారెడ్డి వెంట టిడిపి నాయకులు చిరుమామిళ్ల మధుబాబు, ఇతర టిడిపి నాయకులున్నారు.

# ఈ ఓటమి వైసిపికి తొలి ప్రతిఫలమే : పుల్లారావు

**ప్రజాశక్తి - చిలకలూరిపేట**

మనిషి చేసే ప్రతిపనికీ ప్రతిఫలం అనుభవించి తీరాలనే విషయం వైసిపినే కాకుండా ఎవరికైనా తప్పకుండా వర్తిస్తుందని ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు అన్నారు. స్థానిక పండరీపురంలో తన నివాసంలో గురువారం జరిగిన విజయోత్సవాల సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లుగా వైసిపి వారు ఏం చేశారో రాష్ట్రం మొత్తం చూసిదని, అందులో మొదటి ప్రతిఫలం ఎన్నికల్లో ఓటమి అని అన్నారు. ఇదిలా ఉండగా పుల్లారావు నివాసానికి కూటమి పార్టీల శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అందరికీ పుల్లారావు కృతజ్ఞతలు చెప్పారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటే ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తానని హామీనిచ్చారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా స్థానిక సమస్యలను పరిష్కరించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానన్నారు. ఇదిలా ఉండగా పట్టణ సిఐ, ఎస్‌ఐలు, ఇతర ఉద్యోగులుతో వచ్చి పుల్లారావుకు శుభాకాంక్షలు తెలిపారు.

శుభాకాంక్షలు చెప్పడానికి వచ్చిన శ్రేణులతో పుల్లారావు

# మరో గాజాను తలపిస్తున్న దండకారణ్యం

### నిజనిర్ధారణ బృందంతో నేడు గుంటూరులో సమావేశం : పిడిఎం

**ప్రజాశక్తి-పల్నాడు జిల్లా**

ఆపరేషన్ కగార్ పేరుతో దండకారణ్యంలో ఆదివాసీలపై దాడులను వ్యతిరేకిస్తూ గుంటూరు బ్రాడీపేటలోని జాషువా విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం సభ ఉంటుందని పిడిఎం జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ తెలిపారు. సభలో ఛత్తీస్‌ఘడ్ నిజనిర్ధారణ బృందం సభ్యులు పాల్గొని ప్రసంస్తారని అన్నారు. ఈ మేరకు గురువారం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని ప్రజా సంఘాల కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. దండకారణ్య ప్రాంతంలో ఈ ఏడాది జనవరి నుండి ఇప్పటి వరకూ సుమారు 140 మంది ఆదివాసులు, మావోయిస్టులను ఎదురు కాల్పుల పేరుతో కాల్చి చంపారని, ఆదివాసీ మహిళలపై పసిపిల్లలపై, అత్యాచారాలు, వైమానిక దాడులు, డ్రోన్ దాడులు నిత్యకృత్యమ బయ్యాయని అన్నారు. దండకారణ్యం నేడు రక్తమోడుతూ మరో గాజాను తలపిస్తోందని ఆవేదన వెలిబుచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలకులు తమ స్వార్థం కోసం కార్పొరేట్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకొని ఆదివాసి ప్రాంతాల్లో గనులను కొల్లగొట్టడానికి యత్నిస్తున్నారని, దీనికి వ్యతిరేకంగా ఆదివాసులు పోరాడుతున్నారని తెలిపారు. దండకారణంలో ఉన్న ప్రజలతోపాటు మూలవాసి ఆందోళన మచ్, ఇతర హక్కుల సంఘాల నాయకులు అక్కడ జరిగే దారుణాలను వెలుగులోకి తెస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు వై.వెంకటేశ్వరరావు, ఎన్.రామారావు, ఎస్.చిన్నా పాల్గొన్నారు.

## ముస్లిమ్ మహిళల్లో చైతన్యం వల్లే విజయం

**ప్రజాశక్తి - పెదకూరపాడు**

నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో టిడిపికి ఈ ఎన్నికల్లో మెజారిటీ రావడానికి ముస్లిమ్ వచ్చిన చైతన్యం కారణమని ఆ పార్టీ మండల టిడిపి అధ్యక్షులు రమేష్ అన్నారు. ఆయన్ను మహిళలు గురువారం సత్కరించగా రమేష్ మాట్లాడుతూ ముస్లిములకు అండగా టిడిపి ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు షేక్ ముంతాజ్, ఆషా, షకీరా, షాహిన్ ఆర్తిమల్ల అనిత, మీరాభి, ఖాజాభి, షకీలా, షమీనా, ఖాసీంభి, బాజిబి, షర్మిల, ఖాసీంబి, ముబినా,నాంతున్ పాల్గొన్నారు.

## వరుస ప్రమాదాలతో భయం..

**ప్రజాశక్తి - నాదెండ్ల**

మండలంలోని సాతులూరు వద్ద గుంటూరు - కర్నూలు జాతీయ రహదారిపై వరుస ప్రమాదాలు హడలెత్తిస్తున్నాయి. గతనెల 24న సాతులూరు గ్రామ పరిధిలోని వరుసగా రెండు ప్రమాదాలు జరిగాయి. సాతులూరు గ్రామం ఊరు బయట ఒక ద్విచక్ర వాహనం పడి ఒకరు చనిపోగా గ్రామంలోని వైయస్సార్ కార్యాలయం వద్ద ప్రమాదంలో గ్రామానికే చెందిన మహిళ మృతి చెందారు. రోడ్డు దాటుతుండగా ఒక్కసారిగా ద్విచక్ర వాహనం ఢీకొట్టి మహిళ మృత్యువాత పడ్డారు. కుంచించుకుపోయిన రహదారి, పెరిగిన వాహనాల తాకిడి ఇందుకు ప్రధాన కారణమని స్థానికులు చెబుతున్నారు. ఇక్కడి రోడ్డు పరిస్థితి అర్థం కాని దూర ప్రాంతాల నుండి వచ్చే వాహనదార్లు వేగంగా రావడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని అంటున్నారు. తోపుడు బండ్లపై విక్రయించే వారిని రోడ్డు మార్జిన్‌కు నాలుగు అడుగుల అవతల తమ బండ్లు ఏర్పాటు చేయించుకునేలా మాట్లాడాలని పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవటం లేదని పలువురు విమర్శిస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా హోటళ్లు ఉండడం, వాటి ఎదుట వాహనాలు నిలిపేస్తుండడం రహదారి కుదించుకుపోవడానికి మరోకారణమని అంటున్నారు.

## ఇద్దరు టిడిపి కార్యకర్తలు మృతి

**ప్రజాశక్తి - క్రోసూరు**

మండల కేంద్రమైన క్రోసూరులోని ఎస్సీ కాలనీకి చెందిన సిహెచ్ విజయపాల్ (55) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. విజయ్‌పాల్ గతంలో పెదకూరపాడు నియోజకవర్గ టిడిపి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులుగా పనిచేశారు. టిడిపిలో క్రీయాశీలకంగా పని చేసినా ఆయనకు టిడిపి జిల్లా అధ్యక్షులు కె.శ్రీధర్, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సంతాపం తెలిపారు. విజయ్‌పాల్ కుటుంబాన్ని ఫోన్ ద్వారా పరామర్శించారు. ఇదిలా ఉండగా క్రోసూరులోని కొండ కింద బజారులో గోగిశెట్టి వెంకయ్య (50) గురువారం గుండెపోటుతో మరణించారు. ఆయనకు భార్య, ఒక కుమార్తె ఉన్నారు. మృతుల కుటుంబాలను పరామర్శించిన వారిలో నాయకులు కె.కాశయ్య, వెంకట్రామిరెడ్డి, ఎన్.కోటి, ఎం.శ్రీను, రామాంజనేయులు, డి.యోహాను, సలాం, కె.సాంబయ్య, హాసన్, సీతారెడ్డి, ఎం.లక్ష్మినారాయణ, రాము, చంటి రామయ్య, మస్తాన్, శ్రీను తదితరులున్నారు.

# పెదపరిమిలో టిడిపి,వైసిపి నాయకుల మధ్య ఘర్షణ

**ప్రజాశక్తి - తుళ్లూరు**

రాజధాని అమరావతిలోని తుళ్లూరులో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేశారు. విగ్రహం తల నరికి పక్కనే ఉన్న మురికి కాల్వలో పడవేశారు. ఈ చర్య టిడిపి, వైసిపి శ్రేణుల మధ్య ఘర్షణకు దారితీసింది. పెదపరిమి లో రాజశేఖరరెడ్డి విగ్రహానికి నిప్పు పెట్టారు. ఈ నెల 4 వ తేదీన ఎన్నికల ఫలితాల అనంతరం టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు తుళ్లూరు గ్రామంలో విజయోత్సవ ర్యాలీ జరిపారు. ర్యాలీ స్థానిక దళితవాడలోని కమ్యూనిటీ హాలు వద్దకు రాగానే కొంతమంది అక్కడ ఉన్న రాజశేఖర రెడ్డి విగ్రహానికి టిడిపి, జనసేన కండువాలు వేశారు. విగ్రహం మొహం పై చెక్కారు. ఈ చర్యతో ఆవేశానికి లోనైన వైసిపికి చెందిన కొంతమంది యువకులు మేము లేనప్పుడు కండువాలు కట్టడం కాదని ఫేస్ బుక్ లో మెస్సేజ్ పెట్టారు. మెస్సేజ్ కు రెచ్చిపోయిన కొంతమంది బుధవారం రాత్రి తులసి థియేటర్ దగ్గర ఉన్న రాజశేఖర రెడ్డి విగ్రహం తల నరికి కాల్వలో పడవేశారు. ఎన్నికల కోడ్ నిబంధనల మేరకు రాజశేఖర రెడ్డి విగ్రహానికి అధికారులు టార్పాలిన్ పట్టా కప్పారు. అయినా వదలకుండా విగ్రహం తల నరికారు. అక్కడ నుంచి దళిత వాడలోని రాజశేఖర రెడ్డి విగ్రహం వద్దకు వెళ్లగా అక్కడ వైసిపికి చెందిన యువకులు అడ్డుకున్నారు. దీంతో ఘర్షణ జరిగింది. ఘర్షణలో టిడిపికి చెందిన ఆలూరు శివ తలకు దెబ్బ తగలగ, మూల్పూరి నరేష్ గాయపడ్డాడు. సంఘటన స్థలానికి చేరుకున్న డి ఎస్ పి ఎల్ అశోక్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు పోలీసులు ఇరు పార్టీలకు చెందిన కొంతమందిని అదుపులోకి తీసుకుని పోలీసు స్టేషన్ కు తరలించారు. కాగా కొంతమంది టిడిపి నాయకులు రాజీ యత్నాలు జరుపుతున్నారు. టిడిపికి చెందినవారే రెచ్చగొట్టే ధోరణితో వ్యవహరిస్తున్నారని, రాజశేఖర రెడ్డి విగ్రహాలను ధ్వంసం చేశారని వైసిపికి చెందినవారు అంటున్నారు. పెదపరిమిలో నెక్కల్లు రోడ్డులో ఉన్న రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి నిప్పు పెట్టారు. దీంతో విగ్రహం కొంతమేర కాలిపోయింది.

### ఘర్షణలకు పాల్పడితే చర్యలు తప్పవు : డిఎస్‌పి

రాజధాని అమరావతిలో శాంతియుత వాతావరణంకు భంగం కలిగించేలా వ్యవహరించడం,ఘర్షణలకు పాల్పడటం లాంటి చర్యలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని తుళ్లూరు డి ఎస్ పి ఎల్ అశోక్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. రాజశేఖర రెడ్డి విగ్రహాల ధ్వంసం, టిడిపి,వైసిపినాయకుల మధ్య ఘర్షణల నేపథ్యంలో గురువారం పోలీసులు గ్రామాల్లో మైక్ ప్రచారం చేపట్టారు.పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## లోకేష్‌ను కలిసిన పలువురు ప్రముఖులు

**ప్రజాశక్తి-తాడేపల్లి**

మంగళగిరి నుంచి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిచిన నారా లోకేష్‌ను అమరావతి కరకట్టపై గల ఆయన నివాసంలో గురువారం ఆ పార్టీ సీనియర్ నాయకులు జంగాల సాంబశివరావు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జనసేన మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త చిల్లపల్లి శ్రీనివాసరావు లోకేష్‌ను కలిసి అభినందనలు తెలిపారు. ప్రజా భీష్టానికి అనుకూలంగా పాలన చేయాలని కోరారు. తమ సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ అందరం కలిసి మంగళగిరి అభివృద్ధికి కృషి చేద్దామని చెప్పారు.

## జిజిహెచ్‌లో కంటి జబ్బులకు కార్పొరేట్ వైద్యం

**ప్రజాశక్తి - గుంటూరు**

శరీరంలో ఏ అవయవ లోపం ఉన్నా జీవితం నెట్టుకురావచ్చేమోగాని, కళ్లు లేకపోతే జీవితమే అంధకారమవుతుంది. అంతటి ప్రాముఖ్యమున్న నేత్రాలకు ఏలాంటి అనారోగ్యం వాటిల్లినా గుంటూరు జిజిహెచ్‌లో ఉచితంగా వైద్యసేవలు అందిస్తున్నారు.

**సోమవారం నుండి శనివారం వరకు వైద్యసేవలు**

జిజిహెచ్‌లో సోమవారం నుండి శనివాంర వరకు 28వ నంబరు ఒపి విభాగంలో ప్రతిరోజూ 200 నుంచి 300 మంది చికిత్సలు పొందుతున్నారు. పది నుంచి 15మందికి ఆపరేషన్లు చేస్తున్నారు. కంటి శుక్లాలు, గాయాలు, గడ్డలు, చూపు సక్రమంగా కనిపించకపోవడం, కళ్లు తరచూ మంటలు పుట్టడం, కనుగుడ్లు నొప్పులు, మెల్లకన్ను, ఇతర కంటి సమస్యల వారికి వైద్య సేవలు అందజేస్తున్నారు.

**24 గంటలూ అందుబాటులో వైద్య సిబ్బంది**

జిజిహెచ్ కంటి వైద్యవిభాగాధిపతిగా డాక్టర్ జి రవిబాబు విధులు నిర్వహిస్తున్నారు. ఆయనతోపాటు పలువురు ప్రొఫెసర్లు, 18మంది పిజీ వైద్యులు 24గంటలు అందుబాటులో సేవలు అందిస్తున్నారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడి కంటికి తీవ్ర సమస్య ఎర్పడినప్పుడు తక్షణమే అత్యవసర ఆపరేషన్లు సైతం చేస్తున్నారు.

**అంధత్వం రావడానికి కారణాలు**

మూడు మీటర్ల పరిధి దాటి ఏమీ కనిపించకపోతే దాన్ని అంధత్వంగా పేర్కొంటారు. మెల్లకన్ను, నీటికాసులు, విటమిన్‌లోపం, రెటీనా వ్యాధులు, శుక్లాలు, కార్నియా మీద తెల్లని మచ్చలు, కంటి దెబ్బ తగలడం తదితర కారణాల ద్వారా అంధత్వం వస్తుంది. పాఠశాలలో పిల్లలు బ్లాక్‌బోర్డు కనిపించడం లేదని ఫిర్యాదు చేస్తే తక్షణమే కంటి వైద్యుడిని సంప్రదించడం ద్వార సమస్యను నివారించవచ్చు.

**సమస్య రాకుండా జాగ్రత్తలు**

కంటి చూపు బాగుండాలంటే పోషకాహారం తీసుకోవాలి. తాజా పచ్చని ఆకుకూరలు, క్యారెట్లు, గుడ్లు, చేపలు, మాంసం లివర్, పాలు, బొప్పాయి, మామిడితో పాటు విటమిన్ ఎ ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలి. సూర్య కిరణాలు నేరుగా చూడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎండలో ప్రయాణించేప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. వెల్డింగ్ పనులు చేసే వారు కంట్లో రవ్వలు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఆటలు ఆడేవారు, పనులు చేసేవారు కళ్లకు దెబ్బలు తగలకుండా చూసుకోవాలి.

## అభివృద్ధిబాటలో ఆంధ్రప్రదేశ్

### ఎఎన్‌యులో విజయోత్సవాలు

**ప్రజాశక్తి - ఎఎన్‌యు**

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కమిటీ, పలువురు అధ్యాపకులు, ఉద్యోగులు సంయుక్తంగా తెలుగుదేశం పార్టీ విజయాన్ని కాంక్షిస్తూ సంబరాలు కొనసాగిస్తున్నారు. గురువారం ఉదయం పరీక్ష భవన్ వద్ద టిఎన్టియుసి అధ్యక్షుడు వి. విష్ణు ప్రసాద్, అధ్యాపకులు ఆచార్య వెంకటేశ్వర్లు, ఆచార్య రామచంద్రన్, తదితరులు కేక్ కట్ చేశారు. రాష్ట్రం సంక్షేమ రాష్ట్రంగా నిలిపేందుకు అనుభవశీలురుగా పేరొందిన నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధిబాటలో ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దనున్నారని పేర్కొన్నారు. ఆయన సుభిక్ష పాలనలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర విభజన అనంతరం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా నిలిపే విషయంలో చంద్రబాబు నాయుడు కృషి ఎంతో ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో వికాస కార్యదర్శి కావూరి శ్రీనివాసరావు, సి ఎస్ ఆర్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ఎంవీ రమణ, ఉద్యోగులు నూతక్కి వెంకటేశ్వర్లు ఎం రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలుకు కృషి : కూటమి నాయకులు

**ప్రజాశక్తి - మంగళగిరి**

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్నా ఎన్డీఏ నాయకులు

రాష్ట్రంలో ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి రాక్షస పాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని మంగళగిరి నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి నాయకులు గురువారం మంగళగిరి నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలిపారు. ఐదు సంవత్సరాల పరిపాలనలో రాష్ట్రంలో ఎక్కడ ఒక పరిశ్రమ కూడా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకురాలేదని వారు విమర్శించారు. అంతేకాకుండా ప్రశ్నించే వారిన ప్రశ్నించే వారందరినీ భయపెట్టి భయభ్రాంతులకు గురి చేసే వారిని అన్నారు. అలాంటి ప్రజలందరూ మౌనంగా ఉండి ఓటు ద్వారా ఎన్డీఏ కూటమి కేసి అఖండ విజయం సాధించే విధంగా పనిచేసిన ఎన్డీఏ కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. మంగళగిరి నియోజకవర్గం నుండి టిడిపి అభ్యర్థి నారా లోకేష్ కు ఎన్నడూ లేని విధంగా భారీ మెజార్టీ తీసుకువచ్చిన నియోజకవర్గం ప్రజలందరికీ వారు ధన్యవాదాలు తెలిపారు. నియోజవర్గంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అన్ని నెరవేర్చే విధంగా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి నియోజకవర్గ నాయకులు పోతినేని శ్రీనివాసరావు, నందం అబద్దయ్య, వింజమూరు ఆశబాల, ఏ జయసత్య, దామర్ల రాజు, కె అంకమ్మరావు, జనసేన పార్టీ నాయకులు చిల్లపల్లి శ్రీనివాసరావు, మునగపాటి వెంకట మారుతీరావు, టీ కొండలరావు, షేక్ సుభాని, బిజెపి నాయకులు జై శ్రీనివాసరావు, పి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పేద మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న అవ్వారు వెంకటేశ్వర్లు

## పేద మహిళలకు చీరలు పంపిణీ

**ప్రజాశక్తి - మంగళగిరి**

మంగళగిరిలో టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి నారా లోకేష్ అత్యధిక ఓట్ల మెజార్టీతో విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళగిరి పోలేరమ్మ గుడి వద్ద గురువారం స్థానిక11వ వార్డుకు చెందిన టీడీపీ కార్యకర్త అవ్వారు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నారా లోకేష్ అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలుపొందటం సంతోషంగా ఉందన్నారు. లోకేష్ హయాంలో మంగళగిరి ఐటి హబ్ గా అభివద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆవ్వారు మల్లేశ్వరి, జంజనం సత్యనారాయణ, జంజనం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మనోహర్‌తో విద్యుత్ ఎస్ఈ మురళీకృష్ణయాదవ్ సిబ్బంది

## మనోహర్‌ను మర్యాదపూర్వకంగ కలిసిన విద్యుత్ అధికారులు

**ప్రజాశక్తి-తెనాలి**

ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్‌ను అధికారులు, నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలుస్తున్నారు. ఆయనను ప్రత్యేకంగా అభినందించి సత్కరిస్తున్నారు. దీనిలో భాగంగా విద్యుత్ అధికారులు గురువారం బోస్‌రోడ్డులోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆయనను కలిశారు. విద్యుత్ శాఖ గుంటూరు సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎ.మురళీకృష్ణ యాదవ్ సారథ్యంలో మనోహర్‌ను మర్యాద పూర్వకంగా కలిపి శుభా కాంక్షలు తెలిపారు. ఆయన వెంట డిఈఈ బోరుగడ్డ అశోక్‌కుమార్, గుంటూరు ఎడిఈ(సిఎస్‌ఈ) విశ్వేశ్వరప్రసాద్, డి1 ఎఇ సిహెచ్ దుర్గారావు, సిబ్బంది ఉన్నారు.

పోతినేనికి అభినందనలు తెలుపుతున్న టిడిపి నాయకులు

## 'పోతినేని'కి తెలుగు తమ్ముళ్ల శుభాకాంక్షలు

**ప్రజాశక్తి మంగళగిరి :**మంగళగిరిలో టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి నారా లోకేష్ విజయానికి కృషి చేసిన టీడీపీ గుంటూరు పార్లమెంటు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావును గురువారం ఆయన నివాసగృహంలో పలువురు దేశం తమ్ముళ్లు కలిసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో పోతినేని గడచిన ఐదు సంవత్సరాలలో పార్టీ కార్యకర్తలు, నాయకులను చైతన్య పరుస్తూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు పని చేసి పార్టీ విజయానికి కృషి చేశారన్నారు. దేశం పార్టీ సీనియర్ నాయకులు కొత్తపల్లి శ్రీనివాసరావు, గుంటూరు పార్లమెంటరీ బీసీ సెల్ కార్యదర్శి చీకుల వెంకటేశ్వరరావు, కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి విన్నకోట శ్రీనివాసరావు, ప్రముఖ వ్యాపారవేత్తలు మల్లాది శ్రీనివాస్, ఆళ్ల శ్రీనివాస్ తదితరులు పోతినేని ని అభినందించిన వారిలో ఉన్నారు.

అవగాహన సంస్థ ఆధ్వర్యంలో సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

పాతగుంటూరు ఉర్దూ పాఠశాలలో గెలుపొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

మహిళా కళాశాలలో మొక్కలు నాటుతున్న విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ అధికారులు

## విద్వేష రాజకీయాలకు చెంపపెట్టు : ఎమ్మెల్సీ కెఎస్

**ప్రజాశక్తి-గుంటూరు**

సార్వత్రిక ఎన్నికల్లో దేశంలో విద్వేష, విధ్వంస రాజకీయాలకు ప్రజలు బుద్ధి చెప్పారని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు.ప్రజలు ఎంతో విజ్ఞతగా ఆలోచించి కేంద్రంలో బిజెపికి, రాష్ట్రంలో వైసిపికి గొప్ప గుణపాఠం చెప్పారన్నారు. అవగాహన సంస్థ ఆధ్వర్యంలో గురువారం స్థానిక అరండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో వివికె సురేష్ అధ్యక్షతన నిర్వహించిన ఎన్నికల విశ్లేషణ కార్యక్రమంలో లక్ష్మణరావు మాట్లాడుతూ టిడిపి నాయకత్వంలోని కూటమి అపూర్వ విజయం సాధించిందన్నారు. వైసిపి ప్రభుత్వ అహంకార, నిరంకుశ విధానాలకు ఈ ఫలితాలు చెంపపెట్టు అన్నారు. జగన్ నిరంకుశ పాలనను, కక్షసాధింపు రాజకీయాలను జనం హర్షించలేదని చెప్పారు. మోడీ ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్, ఇతర ప్రజావ్యతిరేక విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అత్యుత్సాహంతో అమలు చేసిందన్నారు. వివిధ రూపాల్లో ప్రజలపై పెనుభారాలు మోపటం, రాజధానిపై యూటర్న్ తీసుకోవటం వంటివి జనాగ్రహానికి గురి చేశాయన్నారు. ఉద్యోగులు, పెన్షనర్లు, టీచర్లు అందరూ జగన్ విధానాలను నిరశించారని తెలిపారు. బిజెపి మతోన్మాద, విద్వేష రాజకీయాలను ఎదిరించే నైతిక బలాన్ని ఇండియా కూటమికి దేశ ప్రజలు అందించారన్నారు. కార్యక్రమంలో విశ్లేషకులు బి.మల్లిఖార్జునరావు, రైతు నాయకులు డాక్టర్ కొల్లా రాజమోహన్, జొన్నలగడ్డ రామారావు పాల్గొన్నారు.

## అరవిందబాబుకు వైద్యుల శుభాకాంక్షలు

**ప్రజాశక్తి - నరసరావుపేట**

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నరసరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యేగా అఖండ మెజారిటీతో గెలుపొందిన డాక్టర్ చదలవాడ అరవింద బాబును గురువారం నరసరావుపేట పట్టణానికి చెందిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు, మరియు వైసిపి డాక్టర్స్ సెల్ వైద్య బృందం డాక్టర్ చదలవాడ అరవింద్ బాబుకు ఆయన ఇంటివద్ద శుభాకాంక్షలు తెలియజేశారు. ఇప్పటి వరకు వైసిపికి పనిచేసిన డాక్టర్లు కూడా చదలవాడ అరవింద్ బాబును కలిసి శుభాకాంక్షలు తెలపడం గమనార్హం. కార్యక్రమంలో సీనియర్ వైద్యులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, డాక్టర్ రామలింగారెడ్డి, డాక్టర్ దత్తు, డాక్టర్ కారసాని శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ పాలూరి శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ ప్రదీప్ రెడ్డి, డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి, డాక్టర్ పేరం రాజనంద రెడ్డి, డాక్టర్ గడ్డం శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ పి రామచంద్రారెడ్డి, డాక్టర్ మేకల చంద్ర కిరణ్ రెడ్డి తదితరులున్నారు.

## సూర్యోదయం టెలీఫిలిం షూటింగ్ ప్రారంభం

**ప్రజాశక్తి-గుంటూరు**

షూటింగ్ ప్రారంభిస్తున్న వెంకటేశ్వరరావు తదితరులు

విద్య నేర్పడం ద్వారా అజ్ఞాన తిమిరాల నుండి విజ్ఞాన లోకాలలో విహరించేందుకు తన టెలిఫిలిమ్స్ ద్వారా చాటి చెబుతున్నట్లు టెలిఫిలిమ్స్ కథా రచయిత, నిర్మాత, దర్శకుడు గన్నె నాగ వాసుదేవరావు పేర్కొన్నారు. గురువారం స్థానిక ఏటి అగ్రహారం రామిరెడ్డి నగర్‌లోని తన నివాసంలో విద్య ప్రాధాన్యతను తెలియజెప్పే 'సూర్యోదయం' టెలిఫిలిం షూటింగ్ ప్రారంభించారు. విశ్వసంకీర్తన ఆచార్య తుర్లపాటి, శంభయాచార్య, జి.వెంకటేశ్వరరావు తొలి ముహూర్తపు షాటును క్లాప్ కొట్టి ప్రారంభించారు. దర్శక, నిర్మాత జి.ఎన్ వాసుదేవరావు మాట్లాడుతూ జడ్పీ డ్రాయింగ్ ఉపాధ్యాయుడిగా ఉంటూనే తన విద్యార్థుల చేత అనేక సామాజిక ప్రయోజత కార్యక్రమాలు ధైర్యంగా పాటలు పాడటం, నటించడం నేర్పించానన్నారు. పదవీ విరమణ అనంతరం తన పూర్వ విద్యార్థులకు నటనను నేర్పించి ప్రోత్సహిస్తూ వారి చేత పదికిపైగా షార్ట్ ఫిలిమ్స్ నిర్మించి 'నేషన్ బిల్డర్' అవార్డు అందుకున్నట్లు చెప్పారు. చిత్రంలో వి.హనుమంతరావు, కె.మమత, సుకన్య, ఎన్.సత్యనారాయణచారి, పి.హరినాథ్‌బాబు, నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

# చెట్లు పెంచితేనే మానవ మనుగడకు రక్షణ

**ప్రజాశక్తి-గుంటూరు**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్ 2, 3 విభాగాల ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వారోత్సవాలలో భాగంగా గురువారం జోసెఫ్ నగర్, కెవిపి కాలనీ లలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఎన్ఎస్ఎస్ కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ డి.ధాత్రికుమారి మాట్లాడుతూ భవిష్యత్తులో మానవ మనుగడ ఆరోగ్యంగా కొనసాగాలి అంటే ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలని, ఇప్పుడు నాటిన మొక్కలు రేపటి తరాలకు గొడుగులా రక్షణ ఇస్తాయని అన్నారు. అంతే కాకుండా సకాలంలో వర్షాలు లేక, అడవులు ఎక్కువగా కొట్టివేయడం వలన మనం ఎంతో నష్ట పోతున్నామని, మంచి ఆక్సిజన్ కోసం ప్రతి ఒక్కరూ కనీసం రెండు చెట్లు నాటాలని కోరారు. ఎన్ఎస్ఎస్ అధికారి కె.సుబ్బరత్తమ్మ మాట్లాడుతూ అభివద్ధి పేరుతో అనవసరంగా చెట్లు తోగించడం ఎంతో బాధాకరమని, దాని ప్రభావం ఎంత దారుణంగా ఉందో మొన్న వేసవిలో అత్యధికంగా ఎండ ప్రభావం వలన అందరికీ తెలిసిందన్నారు. కార్యక్రమంలో కె.ఆనంద్, పి.మేరీ, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-గుంటూరు**

స్థానిక పాత బస్టాండ్ సెంటర్లలోని గవర్నమెంట్ ఉర్దూ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం ఆంధ్రప్రదేశ్ శాస్త్ర సాంకేతిక మండలి, ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్‌కోర్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో డ్రాయింగ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ షేక్.గౌసుల్ మీరా మాట్లాడుతూ ఈ అనంత విశ్వంలో జీవరాశి నివసించడానికి అత్యంత అనుకూలమైన గ్రహం భూమి అని, భూమి పచ్చగా, చల్లగా ఉంటేనే జీవరాశి మనుగడ సాధ్యం అవుతుందన్నారు. ప్రకృతి విపత్తులు పెరిగి భూగ్రహం రోజురోజుకీ నిప్పుల కొలిమిలా మారుతోందని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలని కోరారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్, బహుమతులు అందజేశారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత ప్రతిజ్ఞను నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సిద్దిఖ్, ఉపాధ్యాయులు అప్పారావు, నాగేశ్వరరావు, ధనయ్య, బాబురావు, కలామ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వై.రత్తయ్య, రామారావు తదితరులు

**ప్రజాశక్తి-గుంటూరు**

మానవాళికి ఆక్సిజన్ అందించే మొక్కలు నాటి, వాటిని పరిరక్షించటం ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చు అని హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ వై.రామారావు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జనచైతన్య వేదిక సమావేశ మందిరంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహించిన చర్చా గోష్టిలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అకారణంగా చెట్లను నరికివేసే వాళ్ళకి అపరాధ రుసుం విధించడం జరుగుతుందని హెచ్చరించారు.కేబుల్, మంచినీటి సరఫరా పైపులు, విద్యుత్ స్తంభాల పనుల నిమిత్తం మొక్కలకు హాని కలుగుతుందన్నారు. సిమెంట్ రోడ్లకి, డ్రైనేజీకి మధ్య కొంతమేర ఖాళీ ప్రదేశం ఉంచితేనే వర్షపు నీరు అందులోకి ఇంకి భూగర్భ జలాలు వద్ధి చెందుతాయని తెలియజేశారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్రాంత వ్యవసాయ శాస్త్రవేత్త వై.రత్తయ్య మాట్లాడుతూ కార్బన్‌డయాక్సైడ్ గ్లోబల్ వార్మింగ్‌కి ముఖ్య కారణమన్నారు. ప్రతి చెట్టు ఓఆక్సిజన్ ఫ్యాక్టరీ అని, ప్రాణవాయువును విరివిగా అందించే రావి చెట్టుని నాటాలని సూచించారు. మానవత ముఖ్య సలహాదారు వి. లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ అధికారులు , కమిటీగా ఏర్పడి కార్యాచరణ ప్రణాళిక ప్రకారం గుంటూరు నగరాన్ని హరిత నగరంగా మార్చడానికి ఏర్పాటు చేద్దామని సూచించారు. కల్లూరి మురళీధర్ మాట్లాడుతూ పురుగు మందులు వాడకం తగ్గించి సేంద్రీయ ఎరువులు వాడాలని సూచించారు. కార్యక్రమంలో సామాజిక సేవా తత్పరులు యార్లగడ్డ చౌదరి, మానవత చైర్మన్ పావులూరి రమేష్, ప్రెసిడెంట్ పి. విమలకుమారి, కార్యదర్శి వర్రె సుబ్రహ్మణ్యం, కోశాధికారి టీవీ సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ప్రశాంత వాతావరణానికి సహకరించండి

### గురజాల డిఎస్పి శ్రీనివాసరావు

**ప్రజాశక్తి - దుర్గి**

పల్నాడు పల్లెల్లో ప్రజలు పంతాలకు పోయి గొడవలు చేసుకోకుండా గ్రామాల్లో ప్రశాంత వాతావరణన్ని నెలకొల్పేందుకు సహకరించాలని గురజాల డిఎస్పి కోరారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో పలువురు పోలీస్ అధికారులతో విలేకరుల సమావేశం నిర్వహించారు. బుధవారం మండల పరిధిలోని జంగమహేశ్వర పాడులో పలు గృహాలను దగ్ధం చేసిన సంఘటనలు 21 మందిపై కేసులు నమోదు చేసినట్టు డిఎస్పి శ్రీనివాసరావు తెలిపారు. దీనిలో భాగంగా 20 మందిని కోర్టుకు హాజరు పరచనున్నట్లు తెలిపారు. 21 మందిలో ఒకరు బాలుడు ఉన్నట్లు తెలిపారు. పల్లెల్లోని ప్రజలు పంతాలు వీడి పిల్లలను మంచి చదువులు చదివించుకుని ఉన్నత ఉద్యోగాలు సాధించుకునే దిశగా బాటలు వేసుకోవా లన్నారు. ఆపై గ్రామాల్లో ఇరువర్గాలు శాంతి యుత వాతావరణానికి కృషి చేయాలని తెలి పారు. పల్నాడు ఎస్పి ఆదేశాల మేరకు తామంతా సమర్థవంతంగా విధులను నిర్వర్తిస్తున్నామని తమకు ఎటువంటి పక్షపాతం లేదని నిజాయితీగా విధులు నిర్వర్తిస్తున్నామన్నారు. గ్రామాల్లో గొడవలకు దిగి కేసుల్లో ఇరుక్కుని జీవితాలను పాడు చేసుకోవద్దని సూచించారు. అదేవిధంగా మండల పరిధిలోని ఆత్మకూరులో బుధవారం రాత్రి ఆటో దగ్ధమైన సంఘటన పలువురిని ఆందోళన కలిగించిందని, చివరకు అది ప్రమాద వశాత్తు తగలబడిందని ఆటో యజమాని కుమ్మరి గోపి రాజుపేర్కొన్నాడని తెలిపారు. అర్ధరాత్రి వేళ ఆటో దగ్ధం కావడంతో గ్రామస్తులు ఆందోళన చెందారు. వెంటనే గ్రామంలో పికెట్ చేస్తున్నా పోలీసులు తమకు సమాచారం అందించగానే సంఘటనా స్థలానికి వెళ్లి కొందరిని అదుపులోకి తీసుకొని విచారించగా తమకు ఎటువంటి సంబంధం లేదన్నారు. దీంతో ఆటో యజమాని గోపి రాజును విచారించగా ప్రమాదవశాత్తు ఆటో సీటు కాలిపోయిందని దీని ద్వారా మంటలు ఎగిసిపడ్డాయని తేలిందని చెప్పారు. కార్యక్రమంలో అదనపు ఎస్పి హనుమంతరావు అదనపు డిఎస్సీ రామకష్ణ చారి అదనపు సీఐ ఏ శ్రీనివాసరావు ఎస్ఐ కోటయ్య పాల్గొన్నారు.